APTEL/2014/14090

# శ్రీ మణికంఠ

అధ్యాత్మిక, సామాజిక త్రైమాసిక పత్రిక

ఎడిటర్: పచ్చార్ల ఆంజనేయులు నాయుడు

Valume : 2 | Issue : 2 | Dec 2015 - Feb - 2016 | Pages: 10 | Rs.6/-

సంపుటి : 2 | సంచిక : 2 | డిసెంబర్ 2015 - ఫిబ్రవరి - 2016 | పేజీలు :10 | వెల: 6/-

## అయ్యప్ప ఆలయానికి...

### తెలుగు వాళ్లకు ఉన్న సంబంధం ఏమిటి ?



స్వామియే శరణం అయ్యప్ప... స్వామియే శరణం అయ్యప్ప... కార్తీక, మార్గశిర, పుష్యమాసాలలో ఊరూ, వాడా, వీధీఅంతటా ఈ పిలుపు ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. నలభైరోజు దీక్ష స్వీకరించిన స్వాములు గుంపులుగుంపులుగా ఒక చోట చేరి భక్తి తన్మయులై అయ్యప్ప భజన చేస్తున్న సన్నివేశాలు సర్వత్రా సాక్షాత్కరిస్తాయి... అయ్యప్పదీక్ష... అదో సామూహిక వ్రతం, సమిష్టి భావనకు సంకేతం. తనువునూ, మనసునూ కూడా పరిశుద్ధం చేయగల అయ్యప్ప దీక్ష భక్తులకు ఒక చక్కని అవకాశం! అయ్యప్పదేవుడి అవతరణ కథేమిటి? శబరిమలకు ఎలా వెళ్లాలి? దీక్ష ఎలా తీసుకోవాలి?... అయ్యప్ప స్వామికి సంబంధించిన విశేషాలతో ఈ విశేష వ్యాసం చదవండి...

వివరాలు 2వ పేజీలో...

## శ్రీకృష్ణుడు - భగవద్గీత

**డిసెంబరు 21 - గీతాజయంతి**



భగవద్గీత శ్రీకృష్ణునకు, అర్జునునకు మధ్య కురుక్షేత్ర యుద్ధభూమిలో జరిగిన సంవాదము. ఇది ప్రధానంగా ఆధ్యాత్మ విద్యా విషయము. ఇటువంటి అధ్యాత్మక విషయ సంవాదాలు మహాభారతములో మరికొన్ని కన్పిస్తాయి. అశ్వమేధపర్వములో ఒక ద్విజునకు సిద్ధుడు చెప్పినట్లు శ్రీకృష్ణుడే అర్జుననకు చేసిన తత్త్వోపదేశము ఇటువంటిదే. అలాగే అదే పర్వంలో ఒక బ్రాహ్మణుడు తన పత్నికి చెప్పినట్లు శ్రీకృష్ణుడే అర్జునునకు చెప్పిన బోధ కూడా ఉన్నది. ఇది చాలా విస్తారమైన బోధ. దీనికి 'బ్రాహ్మణగీత' అని పేరు. ఇవి కాక 'గీత' పేరుతో మరికొన్ని బోధలు మహాభారతములో కన్పిస్తాయి.

మిగతా 2వ పేజీలో...

## ధర్మదేవత అడుగుజాడలలో నడచిన "భీష్ముడు"

వివరాలు 3వ పేజీలో...

## వందేళ్ల వంతెన

### పంబన్ రైల్వే బ్రిడ్జి

### సాగరంపై అపురూపమైన నిర్మాణం

వివరాలు 6వ పేజీలో..

## మాయమవుతున్న 'భోగం'



వివరాలు 4వ పేజీలో...

## హిందూ దేవతలు ఎంతమంది ?

వివరాలు 5వ పేజీలో...



## అమ్మ... కమ్మని అనుభూతి

వార్త 7వ పేజీలో...

## వైకుంఠ ఏకాదశి - జాగారణ మహాత్యం

డిసెంబర్ 21, వైకుంఠ ఏకాదశి

వివరాలు 5వ పేజీలో...

## దేవుడు ఆకాశానికి ... భూమికి ప్రభువు...

డిసెంబర్ 25 క్రిస్మస్

వివరాలు 6వ పేజీలో...

## అమెరికాలో జైహింద్

జనవరి 26 రిపబ్లిక్ డే...

వివరాలు 8వ పేజీలో...

## డిసెంబర్ 25న

'అవధూత ఓడిసి బాబా' జన్మదినం లేనట్లే...



వివరాలు 5వ పేజీలో...



## కారణజన్ముడు కార్తికేయుడు

డిసెంబర్ 17న సుబ్రమణ్యం షష్టి

వివరాలు 7వ పేజీలో...

## "బ్రహ్మ" వయస్సు...

**155521972949112**

వచ్చే సంచికలో

## ధర్మదేవత అడుగుజాడలలో నడచిన "భీష్ముడు"



వివరాలు 3వ పేజీలో...





వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ
వ్యవస్థాపకులు, జననేత
శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారి
పుట్టిన రోజు సందర్భంగా...
ఆయన ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు
మరిన్ని జరుపుకోవాలని ఆశిస్తూ...



ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు,అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిషులకు, అభిమానులకు
క్రిస్‌మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు...

మీ... దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి,
పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త,
వై.ఎస్.ఆర్. పార్టీ



# అయ్యప్ప ఆలయానికి...

## తెలుగు వాళ్లకు ఉన్న సంబంధం ఏమిటి ?

దాదాపు, అర్థశతాబ్దం క్రితం, శబరిమలై అయ్యప్ప ఆలయంలో పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. ఆ తర్వాత మళ్లీ గుడికి మరమ్మత్తులు చేశారు. మూలవిరాట్టును పున:ప్రతిష్ట చేశారు. అంతకుముందు అయ్యప్ప అంటే కేరళవాసులకు మాత్రమే తెలుసు. మహా అయితే పక్కనే ఉన్న తమిళనాడులోని సరిహద్దు జిల్లాల్లో కొంత వరకూ అయ్యప్పతత్వం గురించిన అవగాహన ఉండేది. కానీ అగ్నిప్రమాదం సంభవించి, పున:ప్రతిష్ట జరిగాక, అయ్యప్పతత్వం అన్ని దిశలా వ్యాపించింది. మరీ ముఖ్యంగా, ఆంధ్రదేశాన్ని ఆధ్యాత్మికంగా ఒక్క కుదుపు కుదిపేసింది. ఇవాళ అయ్యప్ప భక్తుల్లో సగానికి సగం మందికి పైగా తెలుగువాళ్లే ఉంటారనడం అతిశయోక్తికాదు. నేడు శబరిమలైలో తెలుగు ద్వితీయ భాష అయిందన్నా ఆశ్చర్యం లేదు.

శబరిమలైలోని అయ్యప్ప ఆలయానికి, తెలుగువాళ్ళకీ ఇంకో సంబంధం కూడా ఉంది. అది ఇప్పటిదికాదు. పరశురాముడి కాలం నుండి కూడా ఉందని అంటారు. పరశురాముడి ఆయుధం గొడ్డలి. ఆయన ఆ గొడ్డలితో సముద్రంలో నుంచి కొంత భూమిని పెకలించి పైకితీశాడు. అలా పైకి వచ్చిన భూభాగమే కేరళ ప్రాంతం. అక్కడ ఆయన విశ్వకర్మ కట్టిన గుడిలో అయ్యప్ప విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు. (ఆ కథకు మళ్లీ వద్దాం). మరి గుళ్లోకి మంచి పూజారులు కావాలి కదా ! అందుకని, పరశురాముడు వెదికి వెదికి కృష్ణాతీరంలో ఉన్న ఇద్దరు బ్రాహ్మణ సోదరులను ఎన్నుకున్నాడు. తనతోబాటుగా కేరళకి రమ్మన్నాడు. సరిగ్గా అదే సమయంలో కృష్ణానదికి వరద వచ్చింది. సోదరులలో పెద్దాయన నీళ్ళమీదే నడుస్తూ అవతలి ఒడ్డుకు చేరుకన్నాడు. చిన్నాయన అట్లా చేయలేదు. ఆయన సంకల్పించగానే కృష్ణానది మధ్యకు విడిపోయి, ఆయనకు దోవ ఏర్పరచింది. ఆ విధంగా అప్పటి నుంచి పరశురాముడు ప్రతిష్టించి అయ్యప్పస్వామికి ఇప్పటికీ ఆ తెలుగు సోదరుల సంతతివాళ్లే ముఖ్య పూజారులు. శబరిమలై అయ్యప్ప ప్రధాన అర్చకులను 'తంత్రి' అంటారు. ఎందుకంటే అయ్యప్ప ఆరాధనలో తాంత్రికానికి ప్రాముఖ్యం ఎక్కువ. (మంత్రం + యంత్రం కలిస్తే తంత్రం). ఆగమశాస్త్రానికి, వైదీకానికి అంత ప్రాముఖ్యం లేదు. అందుకనే వారం, వర్జ్యం పట్టింపు లేదు. అయితే, అయ్యప్పకు 'శనివారం ఇష్టమైన రోజని మాత్రం చెబుతారు. ఆ విధంగా అయ్యప్ప భక్తుల మీద శనిప్రభావం ఉండదని భావన. శనికి గుర్తుగా అయ్యప్ప భక్తులు నల్లబట్టలు ధరించడం అందుకే.

అయ్యప్ప భక్తులను 'తంత్రి' అంటారని చెప్పుకున్నాం కదా! తరతరాలుగా తెలుగువాళ్ళే అక్కడ తంత్రులుగా ఉంటున్నారు. వరదలో ఉన్న కృష్ణానదిని దాటి వెళ్లిన ఆ ఇద్దరు సోదరులలో పెద్దాయనది వైష్ణవమార్గం. ఈ మతాన్ని 'తరళనెల్లు' అంటారు. చిన్నాయనది శైవ మార్గం. ఈ మతాన్ని 'తాళవన్' మతం అంటారు. అయ్యప్ప అర్చకులయినవాళ్ళు ఈ 'తాళవన్' మతం అంటారు. అయ్యప్ప అర్చకులయినవాళ్ళు ఈ 'తాళవన్' మతం తాలుకువారే – అంటే చిన్న సోదరుడి సంతతి వాళ్ళన్నమాట. తరతరాలుగా – అంటే చిన్న సోదరుడి సంతతి వాళ్ళనమాట. తరతరాలుగా కేరళలో ఉండిపోవడంవల్ల తెలుగుభాషకు దూరమైనా పేర్లలో మాత్రం కొద్దిగా 'వారు' అన్న తెలుగు గౌరవవాచకం స్పష్టాస్పష్టంగా వినబడుతూ ఉంటుంది. ఇప్పుడున్న తంత్రుల పేర్లు నీలకండరురు తండ్రి, మహేశ్వరరు తంత్రి, మోహనరు తంత్రి, రాజీవరు తంత్రి– కుమారులకు అర్చనాధికారం వారసత్వంగా వస్తోంది. వీళ్ళు అందరూ కలిసి సంవత్సరానికి పొదుగునా ఆలయంలో పూజాదికాలు నిర్వర్తించాలి. మేల్‌శాంతికి తాంత్రిక విద్యలు బాగా తెలిసి ఉండాలి.

1957లో అగ్నిప్రమాదం జరిగాక విగ్రహానికి పున:ప్రతిష్ట చేసినది తాళవన్ మతం కంఠంవారు శంకరారు తంత్రి. ఆంధ్రప్రదేవ్‌లో మొట్ట మొదటి అయ్యప్పగుడి సికిందరాబాద్, బొలారంలో కట్టారు. ఆ గుడిలో అయ్యప్ప విగ్రహప్రతిష్ట చేసిన వారు చెప్పిన శంకరారు తంత్రిగారే. శబరిమలైలో కొత్త అయ్యప్ప విగ్రహాన్ని తయారుచేసిన శిల్పి పట్టినాథ ఆచారిగారే, బొలారంలోని అయ్యప్ప విగ్రహాన్ని కూడా తయారుచేసి ఉండడం విశేషం ! శ్రీమతి లక్ష్మిరాజు లింగం ముదలియార్ ధర్మంగా ఇచ్చిన స్థలంలో కట్టిన బొలారం అయ్యప్ప గుడికి మేనేజింగ్ ట్రస్టీ రాఘవన్‌గారు. ఆయన ముప్ఫయ్ అయిదేళ్లుగా క్రమం తప్పకుండా ఇన్నేళ్లలో యాభై పైచిలుకుసార్లు ఆయన శబరిమలై వెళ్లి ఉండడం కూడా ఒక విశేషమే!

కేరళలో ఉన్న అయ్యప్ప, తెలుగు వాళ్లలో చాలా మందికి ఇష్టదైవం కావడం ఒక విశేషం అయితే, ఒక్క హిందువులకే కాక అటు ఇతర మతాలలో కూడా కొందరికి ఆరాధ్యదైవం అవడం దైవలీలే ! అన్యమతస్థులయిన అయ్యప్ప భక్తులలో మనకు వెంటనే గుర్తువచ్చే పేరు సుప్రసిద్ధగాయకుడు జేసుదాస్. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి అనేక మంది ముస్లిం భక్తులు కూడా శబరిమలైకి దీక్షలో వస్తూ ఉంటారు. అంతేకాక, రెండు మతాలుగా విడిపోయిన శైవాన్నీ, వైష్ణవాన్నీ కూడా కలిపిన సామర స్యదైవం, హరిహరసుతుడు అయ్యప్ప.

అయ్యప్ప చరిత కొంత పౌరాణికం, కొంత చారిత్రకం. అత్రి మహర్షికీ, అనసూయదేవికీ పుట్టినవాడు దత్తాత్రేయ మహర్షి. వాణీ, భవానీ, శ్రీలక్ష్ముల అంశతో జన్మించింది లీలావతి. ఇద్దరికీ వివాహం జరిగింది. పుట్టిన పరమార్థం నెరవేరాక, తిరిగి ఆయా అంశలలో కలిసిపోవడానికి నిరాకరించింది లీలావతి. తనకు ఇంకా ఇహలోకపు సుఖాల మీద మనసు తీరలేదనీ, మానవరూపంలోనే ఉండిపోతాననీ అంది. దానితో దత్తాత్రేయుడికి కోపం వచ్చింది. 'నువ్వు మహిషివి అయిపోతావు' అని శాపం ఇచ్చాడు. (అంటే గేదె రూపంలోకి మారిపోవడం అన్నమాట) 'నువ్వు ఎనుబోతువైపోతావు, నాతో క్రీడిస్తావు' అని ప్రతి శాపం ఇచ్చింది లీలావతి. ఆ విధంగా ... మహిషిగా మారాక లీలావతి గతం అంతా మరిచిపోయి, పరమ దుర్మార్గంగా ప్రవర్తించడం మొదలుపెట్టింది. పైగా ఆమె పరమ దుష్టుడయిన మహిషాసురుడికి చెల్లెలు. తన అన్నను దుర్గాదేవి సంహరించగానే, మహిషి ఇంకా చెలరేగిపోయింది. దేవతలు ఆమె పెట్టే బాధలకు తాళలేక త్రిమూర్తులతో కలిసి ఆలోచించి వారి ముగ్గురి అంశలతో ఒక మంచి మహిషాన్ని సృష్టించి పంపారు. దానిని చూసిన మహిషి ఆకర్షితురాలయింది. వాళ్ళు సరససల్లాపాలతో మునిగిపోయారు. తను వచ్చిన పని పూర్తి కాగానే మహిషుడు తన అంశలలో లీనమైపోయాడు. ముందు ముందు ఏం జరగబోతున్నదో అని భయపడిన మహిషి మాత్రం బ్రహ్మదేవుడి నుద్దేశించి ఘోరమైన తపస్సు చేసింది. తనకు చావు లేనట్లుగా వరమివ్వమంది. కుదరదన్నాడు బ్రహ్మ. పోనీ శివుడికీ, విష్ణువుకీ పుట్టే బిడ్డద్వారా మాత్రమే తనకు మరణం సంభవించేలా వరమివ్వమంది. ఇద్దరు పురుషులకు బిడ్డ పుట్టడం అసంభవమని ఆమె భావన. బ్రహ్మ తథాస్తు అన్నాడు.

ఇదిలా ఉండగా... దితి బిడ్డలయిన దానవులూ, ఆదితి బిడ్డలయిన దేవతలూ కలసి మందరపర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే మహాసర్పాన్ని తాడుగా చేసుకుని సాగరమథనం మొదలుపెట్టారు. దానవులు సర్పం తాలూకు తలను పట్టుకుని ఉండగా, దేవతలు తోక పట్టుకున్నారు. సాగరమథనం చేస్తూ వుంటే... కల్పవృక్షమూ, కామధేనువూ, ఐరావతమూ మొదలైనవి పుట్టుకొచ్చాయి. చివరగా అమృతం వచ్చింది. దితి బిడ్డలు అమృతభాండాన్ని చేజిక్కించుకున్నారు. దాంతో అమృతం ఆదితి బిడ్డలకు అందేటట్లుగా చేయదలచుకున్న మహావిష్ణువు మోహిని రూపాన్ని ధరించి, అమృతాన్ని నేను పంచిపెడతానని చెప్పి ఆ పాత్రను అందుకున్నాడు. అలా ఆవిర్భవించిన ఆ మాయా సుందరిని చూసిన శివుడు తనను తాను మర్చిపోయాడు. భువనైకసుందరిలా ఉన్న మోహినిని చూసి పరవశుడైపోయాడు పరమశివుడు. ఫలితంగా వాళ్ళిద్దరి కలయికలో ఒక బాలుడు జన్మించాడు. శివకేశవులిద్దరూ ఆ పిల్లవాడి కంఠంలో ఒక మణిని తగిలించారు. అప్పటి నుంచీ అతనికి మణికంఠుడనే పేరు వచ్చింది.

ఇక్కడ నుంచి పురాణాలు వచ్చి చరిత్రలో కలుస్తాయి. ఒక పాండ్యరాజ వంశీకుడొకరు తమిళనాడులోని మధుర, తిరనల్వేలి, రామనాథపురం ప్రాంతాలను పాలిస్తూ ఉండేవాడు. అతనికీ, తిరుమల నాయకుడనే మరో రాజుకీ తగాదా వచ్చింది. యుద్ధంలో ఆ రాజు ఓడిపోయాడు. అతడు, అతడి పరివారం తెన్‌కాశి, వల్లియార్, సెన్‌కోట్టయ్, శివగిరి మొదలైన చోట్లకు తరలిపోయి తలదాచుకున్నారు. వాళ్ళలో ఛంబళనాడు రాజవంశానికి చెందిన వాళ్ళు కేరళకు వలస వెళ్ళిపోయారు. తిరువాన్‌కూర్ రాజు వాళ్ళకు 'పందళం' అనే ఊరునూ, పరిసర ప్రాంతాలనూ ఏలుకొమ్మని ఇచ్చాడు. ఛంబలనాడు రాచవంశంలో చాలా ప్రసిద్ధికెక్కినవాడు రాజశేఖరుడు. అతడు ధర్మాత్ముడు. జనరంజకంగా తన రాజ్యాన్ని పాలిస్తూ ఉండేవాడు. అయితే, అతనికి ఒకే ఒక్క లోటు ఉండేది. అదే – సంతానం లేకపోవడం. సంతానం కోసం అతడు శివుని ప్రార్థిస్తూ ఉండేవాడు. అయితే, అతనికి ఒకే ఒక్క లోటు ఉండేది. అదే – సంతానం లేకపోవడం. సంతానం కోసం అతడు శివుని ప్రార్థిస్తూ ఉండేవాడు. ఒక రోజున రాజశేఖరుడు అడవిలో వేటకు వెళ్లాడు. అక్కడ అతనికి మెడలో మెరుస్తున్న మణితో ఉన్న మణికంఠుడు కనిపించాడు. ఆ పిల్లవాణ్ని ఏం చేయాలా అని రాజశేఖరుడు ఆలోచిస్తూ వుండగా మునిరూపంలో ఉన్న శివుడు కనబడి, మణికంఠున్ని కొడుకుగా స్వీకరించమని రాజశేఖరుడికి చెప్పాడు. పన్నెండేళ్ళు గడిచాక, మణికంఠుడంటే ఎవరో అందరికీ తెలుస్తుందన్నాడు.

ఆ పిల్లవాడు సాక్షాత్తు శివుని కరుణ వల్ల వచ్చినవాడే అని నమ్మింది మహారాణి. మణికంఠున్ని ముద్దుమురిపాలతో పెంచింది. కానీ అతనిని పులిపాల కోసం పంపవలసివస్తుందని అప్పట్ల ఊహించలేదామె. అనంతరం ఆమెకు ఒక కుమారుడు కలిగాడు. అతనికి రాజరాజన్ అన్న పేరు పెట్టారు. ఈలోగా మణికంఠున్ని పందళరాజ్యానికి రాజుగా ప్రకటించదలచుకున్నాడు రాజశేఖరుడు. తనే రాజైపోవాలని కుట్రలు పన్నుతున్న మంత్రికి అది నచ్చలేదు. మణికంఠుని మీద విషప్రయోగం చేశాడు. సాక్షాత్తు ఆ శివుడే వచ్చి మణికుంఠుని ప్రాణాలు కాపాడాడు.

మిగతా 5వ పేజీలో...



# శ్రీకృష్ణుడు - భగవద్గీత

మొదటిపేజి తరువాయి

శాంతిపర్వం పంచమాశ్వాసం (తిక్కన రచన)లో తులాధారుడనువాడు జాబిలికి చెప్పిన బ్రహ్మగీత, వృత్ర – శుక్ర సంవాద రూపమైన వృత్తగీత, బ్రహ్మ హంసయై సాధ్వుల కుపదేశించిన హంసగీత కన్పిస్తాయి. మహాభారతముఓ ఇందరి గీతలు ఆయా గీతాప్రబోధకుల పేరున ఉండగా, యుద్ధభూమిలో జరిగిన కృష్ణార్జునుల సంవాదానికి కృష్ణఘీత అని పేరు పెట్టకుండా భగవద్గీత అని పేరు పెట్టడం గమనించదగింది. కృష్ణగీత అని పేరు పెట్టి ఉంటే దానికిం తటి ప్రసిద్ధి లభించేది కాదేమో !భగవద్గీత అంటే భగవంతుడు చెప్పిన గీత అని అర్థం. భగవంతుడు అన్న పదానికి రెండ విధాలుగా కన్పిస్తాయి. ఒకటి – సృష్టి, స్థితి, లయకారుడైన ఈశ్వరుడు అని రెండవది.

**ఉత్పత్తించ వినాశం చ భూతానామాగతిం గతిమ్ విద్యాం చావిద్యాంచ యోవేత్తి స భగవానితి**

అన్న ప్రమాణాన్ని బట్టి తత్త్వజ్ఞాని అని, చారిత్రక పురుషుడైన శ్రీకృష్ణుడు సృష్టి, స్థితిలయ కర్తయైన భగవానుడు కాదు. వేదవేదాంగాలు చదివి తత్వజ్ఞానియై ఆ అర్థములో భగవంతుడుగా చెప్పదగినవాడు. చారిత్రక పురుషుడైన శ్రీకృష్ణుని అవతార పురుషునిగా విద్వాంసులు, మతప్రచారకులు మార్చటంవలన, ప్రచారం చేయటం వలన, ఒక తత్వజ్ఞాని చేసిన బోధగా కాక ఈశ్వరుడు చేసిన బోధగా భగవద్గీత ప్రాచార్యాన్ని సంపాదించుకొన్నది. ఆధ్యాత్మిక జ్ఞాననిధిగా పేరుగాంచి ఏ ఇతర గ్రంథమూ పొందని ప్రచుర్యాన్ని పొందింది.

క్రీ.పూ. 1400 ప్రాంతీయుడైన చారిత్రక శ్రీకృష్ణుడు అర్జునునకు చేసిన తత్వబోధ మౌఖికంగానే బహు కాలం ప్రచారం పొంది క్రీ.పూ. 6,5వ శతాబ్దాల ప్రాంతంలో ఒక విద్వాంసుని చేత శ్లోకరూపంగా రూపొంది ంచబడి భగవద్గీతగా మారినట్లు విద్వాంసుల అభిప్రాయము. తొలుత 24 వేల శ్లోకాల పరిమితిగల భారతము తర్వాత లక్ష శ్లోకాల గ్రంథంగా పెంపొందినట్లు భగవద్గీత కూడా అనేక ప్రక్షిప్త శ్లోకాలతో విస్తరించబడింది. అందువలననే పరస్పరం అంగీకారం కాని విషయాలు, పునారుక్తులు భగవ ద్గీతలో చోటు చేసుకున్నాయి. అంతేకాక శ్రీకృష్ణుని ఈశ్వరు నిగా తలపింపజేసే ప్రయత్నాలు జరిగాయి. భగవద్గీతలోనే శ్రీకృష్ణుడు ఈశ్వరుడు కాదని తెలిపే సందర్భాలు ఉన్నాయి.

**బహూని మే వృతీతాని జన్మాని తవ చార్జున్ (4-5)**
**ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేర్జున ! తిష్ఠతి (18-61)**

అర్జునా ! నీకూ నాకూ అనేక జన్మలు జరిగిపోయాయి అని తనను గూర్చి ఉత్తమ పురుషలో చెప్పి, ఈశ్వరుడు తాను వేరుగనుక తానుకాక ఈశ్వరుడే సమస్త ప్రాణుల హృదయ స్థానంలో ఉన్నాడని కూడా ఉపదేశించాడు. ఇటువంటి విషయాలను బట్టి మౌఖిక ప్రచారంలో గల కృష్ణగీతను భగవద్గీతగా రూపొందించిన విద్వాంసుడు శ్రీకృష్ణునకు, ఈశ్వరునికు భేదాన్ని పాటించినట్లు, అనంతర కాలంలో శ్రీకృష్ణుడే ఈశ్వరునిగా కల్పించిన శ్లోకాలు గీతలో చేరినట్లు స్పష్టమౌతున్నది.

శ్రీకృష్ణుడు తనగురువైన సాందీవని వద్ద వేద వేదాంగాలను అధ్యయనం చేసినవాడు. అజన్మాంతం యోగా భ్యాసాన్ని చేసినవాడు. ధర్మప్రియుడు, అధర్మద్వేషి, బలవం తుడైన యోధుడు, ధర్మరాజు రాజసూయయాగానికి వచ్చిన రాజులలో ఎవరూకూడా శ్రీకృష్ణుని చేత జయింప బడకుండా లేరు అని భీష్ముడంటాడు. ('సభలోనసున్న యీ యవనిపు లెల్లనాతని దయం బరిముక్తులు వాని చేత నాహవ జితులు ందదీయ శరణార్థులు' అని నన్నయ భారతము సభా 2-24) నిత్యసత్య వ్రతుడు. తన సత్యావ్రత దీక్ష వలన పరీక్షిత్తును పునర్జీ వింపజేసినవాడు. సుదర్శన చక్రం కోసం రుక్మిణితో వివాహ మైన పిదప 12 సం॥లు బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ హిమాల యాలలో దీక్ష చేసినవాడు (తిక్కన సౌప్తికపర్వం 2-49) ఆనాటి వేదధర్మ ప్రచారకుడు. తానే ఈశ్వరుడనని చెప్పుకొనేటంత అజ్ఞాని కాదు. గొప్ప జ్ఞాని, స్వోత్కర్ష కోసం ప్రాకులాడే వాడు కాదు.

కనుక భగవద్గీతలో మనకు కన్పించే శ్రీకృష్ణుని విశ్వరూప సందర్శనాదులు. ఇతర యోగమహిమలు విద్వాంసుల కల్పితాలు, భగవద్గీత జీవ, ఈశ్వర, ప్రకృతి తత్వాలను, జ్ఞానాన్ని, యజ్ఞాన్ని, కర్మను, యోగాన్ని బోధించే జ్ఞాననిధి. మానవ జీవితాన్ని సాఫల్యం చేసుకొనేందుకు లభిస్తున్న అరుదైన 'ప్రాక్టికల్ గైడ్'. అందులోని పై విషయాలను ఆకళింపు చేసుకొని ఆచరించితే మానవజన్మ సఫలమౌతుంది.

# బేడి ఆంజనేయుడు



తెలుగువారి అతి ప్రధాన పుణ్యక్షేత్రం తిరుపతి. కలియుగ దైవ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆవిర్భవించిన ఆ పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో ఏడు కొండల స్వామివారి సన్నిధిలో ఉన్న దైవం 'బేడి ఆంజనేయుడు', స్వామి వారి చేతులకు, కాళ్ళకు బేడీలు తగిలించి వుండటం వల్ల 'బేడి ఆంజనేయుడు' అని పేరు వచ్చింది.

వాయుదేవుని అనుగ్రహం వలన అంజనీదేవి గర్భాన జన్మించిన ఆంజనేయుడు బాలుడుగా ఉన్నప్పుడే అల్లరి చేస్తూ, అపరిమిత ధైర్యసాహసాలు ప్రదర్శిస్తూండేవాడట. ఎంత చెప్పినా అల్లరి మానకపోగా ఒక రోజు శేషాచలం కొండపై నుండి ఎగరడం గమనించిన అంజనీదేవి తన ముద్దుల కొడుకు చేతులకు, కాళ్ళకు బేడీలు వేసి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఎదురుగా నిలబెట్టిందని పురాణోక్తి. ఈ విధంగా ఆంజనేయస్వామి బేడీలు వేసి నిలబెట్టే సంప్రదాయం ఉత్తరభారతంలో ఎక్కువగా కనబడుతుంది. తిరుపతిలో మహంతుల కాలం నుండీ ఈ ఆచారం ప్రారంభమైనట్లు చెబుతారు. వీరి హయాంలోనే ఈ స్వామి దేవాలయం నిర్మితమైందని భావించబడుతోంది.

తిరుపతిలో బేడి ఆంజనేయస్వామి వారికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తారు. ప్రతి రోజూ వేంకటేశ్వరస్వామి వారికి ప్రసాదం నివేదన చేసిన అనంతరం బేడి ఆంజనేయుడికి కూడా ప్రసాదం వస్తుంది. ప్రతి ఆదివారం బేడి ఆంజనేయుడికి జరిగే పంచామృతాభిషేకం చూసి తీరవలసిందే. శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలలో గరుడసేవ రోజున వేంకట్వేరస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి జరిగే ఊరేగింపు ఆంజనేయస్వామివారి ఆలయం నుండే ప్రారంభమవడం విశేషం.

ప్రతి మాసం పునర్వసు నక్షత్రం రోజు తిరుపతిలో శ్రీసీతారామ లక్ష్మణులకు శేషహారతిని ఇవ్వడం ఆచారం. వారికి హారతి ఇచ్చిన అనంతరం ఆంజనేయులవారికి కూడా శేషహారతిని ఇస్తారు. అలాగే శ్రీరామచంద్రుడికి అలంకరించిన పుష్పమాలను కూడా శ్రీరామభక్తుడైన ఆంజనేయస్వామి విగ్రహానికి అలంకరించడం సంప్రదాయంగా వస్తోంది. ప్రతి ఏటా హనుమజ్జయంతి పర్వదినాన్ని ఇక్కడ వైభవోపేతంగా నిర్వహిస్తారు. వేలాది మంది భక్తులు ఈ పర్వదినానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని, పునీతులవుతారు.



# శ్రీదత్తాత్రేయుని స్మరిస్తే చాలు సర్వం లభిస్తాయి

డిసెంబర్ 25 దత్తాత్రేయ జయంతి

త్రిమూర్త్యాత్మకమయిన శ్రీదత్తాత్రేయుడు అనఘా వల్లభుడు. దత్తాత్రేయ జయంతి నాడు దత్తాత్రే యారాధన చాలా మంది. అత్రి, అనసూయలకు కుమారునిగా, త్రిమూర్తుల తేజం 'దత్త' నామంతో అవతరించింది. ఈ దత్తాత్రేయ స్వామియే కుమారస్వామికి గురువు. పరశురామునికి శ్రీవిద్యను ప్రసాదించింది దత్తుడే.

ప్రహ్లాదునికి జ్ఞానప్రదాత. అలర్కునికి యోగమార్గ ప్రదాత కూడా దత్తాత్రేయుడే. నహుష జన్మమునకు వరప్రదుడు దత్తగురువే. యదుమహారాజకు జ్ఞానబిక్ష పెట్టిందీ ఈయనే.

సాలంకృతమునికి అవధూత మార్గాన్ని ప్రసాదించినవాడు, కార్తవీర్యార్జు నునికి మంత్రో పదేశం చేసింది. సిద్ధనాగార్జునునికి రససిద్ధిని ఒసగినదీ, గోసంరక్షకునికి యోగోపదే శాన్నించిందీ, ఆదిశంకరా చార్యలకు సహస్ర నమోప దేశాన్ని ఇచ్చింది. శ్రీదత్తమూర్తే.

పీఠాపురంలో వెలసిన శ్రీపాద శ్రీవల్ల భులు దత్తావతారుడే. గాణుగాపురంలోని నృసింహసరస్వతి యతీంద్రులూ దత్తస్వరూ పులే. మాణిక్య ప్రభువు, అక్కల్‌ట మహారాజు, షిర్డీసాయి నాథుడు దత్తస్వ రూపులే. పాదుకలు ధరించి, మాలధార ణలతో కనిపించే దత్తాత్రేయ స్వామి పరిపూర్ణ జ్ఞానా వతారుడు. ఆయన వద్ద ఉండే కుక్కలు నాలుగు వేదాలు, గోవు భూదేవికి ప్రతీక.

మహాభయ నివారకుడు, మహాజ్ఞాన ప్రదాయకుడు, అవధూత అయినటువంటి శ్రీదత్తాత్రేయుని స్మరిస్తే చాలు సర్వం లభిస్తా యి. అందుకే ఈ స్వామిని 'స్మర్తృగామి' అని అంటారు.

# ధర్మదేవత అడుగుజాడలలో నడచిన "భీష్ముడు"

**ఫిబ్రవరి 18వ తేదీ భీష్మ ఏకాదశి**



భీష్మకేదశి చాలా పవిత్రమైంది. భారత యుద్ధంలో ఏడు అకౌహిణుల సైన్యంతో సిద్ధపడిన పాండవులను పది రోజులపాటు యుద్ధంచేసి, గజగజలాడించిన మహాయోధులు భీష్ముడు, భీష్మాచార్యుడి అసలు పేరు దేవవ్రతుడు. కురువంశ పురాజు శంతనుడు, గంగాదేవికి జన్మించిన అష్టమ సంతానం. దేవవ్రతుడు యవ్వనంలో ఉన్న కాలంలో తన తండ్రి తనకు వివాహం చేస్తాడని ఎదురు చూస్తున్న సమయంలో, శంతనుడు ఒకసారి వేటకు వెళ్లి యమునా తీరంలో యోజనగంధియైన సత్యవతిని చూసి మోహానికి లోనుకాగా సత్యవతిని తన తండ్రికిచ్చి వివాహం జరిపించాడు. సత్యవతి తండ్రి దాశరాజు తన కుమార్తెకు కలిగే కుమారుడికే రాజ్యాన్ని అప్పగించాలని షరతు విధించాడు. దాశరాజు షరతుల మీద తాను వివాహాన్నే త్యజించి, ఆ జన్మ బ్రహ్మచారిగానే ఉంటానని భీష్మ... ప్రతిజ్ఞ చేసిన కారణాన 'భీష్ముడు'గా వ్యవహరింపబడినాడు. భీష్ముడు ధర్మదేవత అడుగుజాడల్లో నడుస్తూ అధర్మానికి అవకాశాన్నే ఇవ్వలేదు. కొడుకు త్యాగానికి మెచ్చిన శంతనుడు భీష్మునికి స్వచ్ఛంద మరణాన్ని వరంగా ప్రసాదించాడు.

భీష్ముడు ధృతరాష్ట్రుని కుమారులైన కౌరవులకు, పాండు రాజు కుమారులైన పాండవులకు కృపాచార్యులు, ద్రోణాచార్యుల ద్వారా సకల విద్యలను నేర్పించారు. కురుపాండువల మధ్య రాజ్యావర్తత విషయంలో శతృత్వం ఏర్పడి మహాభారత యుద్ధానికి దారితీసింది. భీష్ముడు కౌరవ సైన్యానికి సర్వసైన్యాధ్యక్షుడి బాధ్యతలను చేపట్టారు. పది రోజులు యుద్ధం చేసిన తరువాత శిఖండిని చూస్తూనే అస్త్ర సన్యాసం చేశాడు భీష్ముడు. ఆ సమయంలో అర్జునుడు వేసిన బాణం దెబ్బలకు నేలకొరిగాడు అంతటి మహానుభావుడు నేలమీదపడరాదని తలంచి, అర్జునుడు బాణాలతో అంపశయ్యను ఏర్పాటు చేశాడు. అది దక్షిణాయనం.

ఉత్తరాయణం దేవతల కాలమని, ఉత్తరాయణంలో స్వర్గస్తులైన వారు స్వర్గానికి వెళ్తారని ప్రతీతి. భీష్ముడు శ్రీకృష్ణునితో 'కృష్ణా! నాకు అనుమతి ప్రసాదించు. ఈ దేహాన్ని పరిత్యాగం చేస్తాను. నీ ఆజ్ఞ లభించినచో నాకు పరమగతి సంప్రాప్తమవుతుంది అంటే – భీష్మాచార్య! ఈ లోకంలో నీవు చేసిన ఏ పాపమూ లేదు. నీవు వసులోకానికి ప్రయాణం చేయగలవు అన్నాడు.

అంపశయ్య మీద భీష్ముడు ఏబది ఎనిమిది దినాలున్నాడు. మాఘమాసం శుక్లపక్షం అష్టమీ తిథినాడు ఉత్తరాయణ పుణ్యకాలంలో పార్థివ శరీరాన్ని విసర్జించి తను కోరుకున్న మరణాన్ని పొంది వసులోకాన్ని చేరాడు. మరణ సమయాన శ్రీకృష్ణుని తన వద్దకు రప్పించుకుని విష్ణు సహస్త్రనామాన్ని కీర్తనం చేస్తూ మోక్షం పొందిన ధన్యజీవి బీష్ముడు.

కృష్ణునికి ఏ అష్టమి తిథి ఇష్టమో కృష్ణుని జన్మనక్షత్రం ఏ రోహిణి అవుతుందో సరిగ్గా అదే నక్షత్రంలో, అదే తిథిలో తాను మోక్షానికి వెళ్లాలని ఆలోచించి శ్రీహరిని ప్రార్థించిన వేళ కృష్ణరూపంలో ఉన్న శ్రీహరి భీష్ముని చేరువకి వచ్చి స్వయంగా విష్ణుసహస్రనామాన్ని విని మోక్షానికి పంపాడు. భీష్ముడు మోక్షానికి పోయింది అష్టమీ తిథినాడు అయిన కారణంగా, భీష్మాష్టమి అనే పర్వదినాన్ని లోకానికి అందించడమే కాకుండా, తన కిష్టమైన ఏకాదశి తిథిని భీష్మునికి కేటాయించి భీష్మఏకాదశి అనే పర్వదినాన్ని లోకానికి భీష్మప్రబోధిత విష్ణుసహస్రస్తోత్ర పారాయణం, విష్ణుపూజ వలన భగవదనుగ్రహం కలిగి ఇష్టకార్యసిద్ధి జరుగుతుందని శాస్త్రవచనం.

'మాఘ శుక్లాష్టమీ భీష్మాష్టమీ అస్యాం భీష్మాష్టమీ అస్యాం భీష్మాద్దేశేన యేశ్రార్ధం కర్వంతితే సంతతి మంతో భవంతి తత్రశ్రాద్ధకావ్యం తర్పణంతు నిత్యం తర్పణోకృతే సంవత్సరో పాత్తదురితానాశ:' అని మాఘశుద్ధ అష్టమీనాడు భీష్ముని స్మరించుకొని భీష్మునికి శ్రాద్ధకర్మలు చేసేవారికి సంతానాభివృద్ధి, పుణ్యప్రాప్తి చేకూరుతుందని నిర్ణయసింధు, ధర్మసింధు వ్రత గ్రంథాలు తెలుపగా, పద్మపురాణం కూడా చెప్పబడింది.

– పచ్యార్ల ఆంజనేయులు నాయుడు

# అయ్యప్ప ఆలయానికి...

2వ పేజీ తరువాయి...

ఇలా కాదని చెప్పి, ఇంకో పన్నాగం పన్నాడు మంత్రి. రాణీగారితో కలిసి మంత్రాంగం నడిపి, తలనొప్పి వచ్చినట్లుగా నటించమని ఆమెతో చెప్పాడు. ఆ ఉత్తుత్తి తలనొప్పి వచ్చినట్లుగా నటించమని ఆమెతో చెప్పాడు. ఆ ఉత్తుత్తి తలనొప్పి ఎన్ని రకాల వైద్యాలకూ లొంగలేదు. అప్పుడు రాణీ చెప్పింది.. పులిపాలు తెస్తేగానీ తన శిరోవేదన తగ్గదని, దాంతో పులిపాలు తెచ్చినవాళ్ళకు అర్థరాజ్యం ఇస్తానని ప్రకటించాడు రాజు. ఆశతో ఎంతో మంది వెళ్లినా పులిపాలు దొరకలేదు. అప్పుడు ' నేను అడవికి వెళ్లి పులిపాలు తెస్తాన'ని తయారయ్యాడు ముక్కుపచ్చలారని పిల్లవాడయిన మణికంఠుడు. వద్దని వారించాడు తండ్రి రాజశేఖరుడు. తండ్రికి నచ్చచెప్పి అడవికి వెళ్లాడు మణికంఠుడు. దేవలోకం చేరి దౌర్జన్యం చేస్తున్న మహిషిని దివ్యదృష్టితో చూశాడు. ఆమెతో తలపడ్డాడు. మహిషి ఒంటి నుంచి కారుతున్న ఒక్కొక్క రక్తపు చుక్క, ఒక్కొక్క మహిషిగా మారడం చూసి ఆమె కుత్తుక నులిమి కిందపడేశాడు. కిందపడిన మహిషి అళుదామేడు పర్వతంగా మారింది. అది ఇంకా పెరిగిపోతూ ఉండడం చూసి దానిమీద ఒక బండ పడేశాడు అయ్యప్ప. ఆ తర్వాత దానిమీద తాండవం చేయడం మొదలుపెట్టాడు.

మహిషి మరణించి మళ్ళీ కపిలమహర్షి కూతురు లీలగా, ఆ తర్వాత జన్మలో కరుప్పన్ కూతురుగా పుట్టింది. కరుప్పన్ కుమార్తెగా జన్మించినప్పుడు ఆమె ముఖకవళికలు గేదెను గుర్తుతెచ్చేవిగా ఉండేవి. ఆమె మణికంఠుని చూసి మోహించి, పెళ్లిచేసుకోమని కోరింది. ఇది ధర్మశాస్త్ర అవతారమనీ, ఈ అవతారంలో తాను బ్రహ్మచర్య దీక్షను అజన్మాంతం పాటిస్తాననీ చెప్పాడు మణికంఠుడు. ఆమె వినలేదు. అప్పుడు అయ్యప్ప ' నువ్వు ఇక్కడే 'మాళికాపురోత్తమ్మ' అనే దేవతగా నాతోబాటు పూజలు అందుకుంటావు. నా కోసం ప్రతి సంవత్సరం దీక్షలో ఉన్న భక్తులు వస్తూ వుంటారు. మొదటిసారి దీక్షలో వచ్చే భక్తులను కన్నెసాములు అంటారు. ఏదైనా సంవత్సరంలో, ఏ ఒక్క కన్నెస్వామి నా దర్శనానికి రాకపోతే, అప్పుడు నిన్ను పెళ్లి చేసుకుంటాను' అంటాడు అయ్యప్ప, కన్నెస్వాములు అయ్యప్ప దర్శనం తరువాత తాము వచ్చినట్లుగా సూచిస్తూ కొబ్బరికాయలు మాళికా పురోత్తమ్మ గుడిచుట్టూ దొర్లిస్తారు. దాంతో 'ఈ సంవత్సరం కూడా ఇంత సంఖ్యలో కొత్త భక్తులు వచ్చారే!' అని ఆమె నిరాశపడుతూ ఉంటుంది. ఆ పక్కనే నాగదేవతకు ఆలయం ఉంది. అక్కడ పాములవాళ్ళు నాగస్వరం ఊదుతూ ఉంటారు.

మహిషి సంహారం తర్వాత మణికంఠుడు పులిపాలకోసం చూశాడు. దేవతలు పులుల రూపంలో వచ్చారు. ఇంద్రుడు ఒక పులిగా మారగా, ఆ పులిమీదే సవారీచేస్తూ మణికంఠుడు, మణికంఠుడు పందళానికి తిరిగి వచ్చాడు. అందరూ ఆనందభరితులయ్యారు. రాణీ, మంత్రీ పశ్చాత్తాపపడ్డారు. రాజశేఖరుడు మణికంఠుని పట్టాభిషేకం చేసుకోచున్నాడు. అప్పటికి అతడికి పన్నెండేళ్లు నిండాయి. అప్పుడు దైవనిర్ణయాన్ని అనుసరించి, అతని జన్మవృత్తాంతమేమిటో అందరికి వెల్లడి అయింది. తనకు రాజ్యాధికారం మీద మమకారంలేదని చెప్పాడు మణికంఠుడు. ఒక బాణం వదిలి, అది ఎక్కడపడితే అక్కడ తనకు గుడి కట్టించాలని చెప్పాడు. బాణం శబరిమల మీద పడింది. అక్కడే గుడి కట్టాడు. ఆ మణికంఠునే అయ్యప్పగా భక్తులు ఆరాధిస్తున్నారు.

ఈ కథలో ఇంకొక ఉపకథ కూడా ఉంది. అయ్యప్ప అడవికి వెళ్లినప్పుడు అక్కడ 'అతనికి వావర్ అనే ముస్లిం అడవిదొంగ అటకాయించాడు. పోరాటం జరిగింది. వావర్ లొంగిపోయి, అయ్యప్పకు అనుంగ భక్తుడయ్యాడు. 'నా కోసం వచ్చే భక్తులు మొదటగా నిన్నే పూజిస్తారు' అని చెప్పాడు అయ్యప్ప. అట్లాగే, ఈ నాటికీ కూడా మొదటిసారిగా శబరిమలై వెళ్లే భక్తులు 'ఎరిమేలి' వెళ్లి, అక్కడ గిరిజనుల వేషాలతో ఆడి,పాడి, మసీదులో వావర్ స్వామికి పూజలు చేసి, విభూతిని ప్రసాదంగా తీసుకుని అక్కడే ఉన్న కిరాతశాస్త గుడిలో పూజలుచేస్తారు.

హరిహరసుతుడైన అయ్యప్ప పందళరాజ కుటుంబీకుడు, పందళం అనే ఊరు ఇప్పటికీ ఉంది. ఆ ఊళ్ళో అయ్యప్ప వంశస్తులు ఇంకా ఉన్నారు. పందళ రాజప్రసాదం కూడా ఉంది. మనం పంబానది నుంచి నీలిమల కొండ ఎక్కుతున్నప్పుడు అక్కడ ఒకచోట అయ్యప్ప వంశస్తుడయిన పందళరాజు కూర్చొని భక్తులకు ప్రసాదం ఇస్తూ ఉంటాడు. పందళంలో అయ్యప్ప తాలూకు ఆభరణాలు ఇంకా ఉన్నాయి. మకర సంక్రాంతినాడు ఆ ఆభరణాలను పందళ రాచకుటుంబీకులు ఒక పెట్టెలో పెట్టుకుని అడవిమార్గం ద్వారా అతిత్వరగా ప్రయాణం చేస్తూ శబరిమలైకి తీసుకువస్తారు. విచిత్రం ఏమిటంటే, అంతకుముందు వరకు అక్కడలేని రెండు గరుడపక్షులు ప్రత్యక్షమై, ఆకాశమార్గాన ఆ ఆభరణాలను కాపలా కాస్తున్నట్లుగా ఎగురుతూ శబరిమలైదాకా వచ్చి, ప్రదక్షిణాలు చేసి వెళ్లిపోతాయి.

శైవం, వైష్ణవం రెండు మతాలుగా విడిపోయి స్పర్ధలు ప్రబలినప్పుడు, శివకేశుల అభేదాన్ని చాటిచెబుతూ సమైక్యతకు దారితీసింది అయ్యప్పతత్వం! హరిహరసుతుడు అయ్యప్పకు కుల,మత, దేశప్రాంత విభేదాలు లేవు. అయ్యప్పదీక్షలో ఉన్నవాళ్ళందరూ అయ్యప్పతో సమానమే అన్న భావన అందరికీ ఉండాలి. మరీముఖ్యంగా ఆ దీక్షను స్వీకరించిన వాళ్ళు ఆ సంగతిని సైతం మననం చేసుకుంటూ అతిపవిత్రంగా ఉండాలి. అయ్యప్ప తత్వంలో అన్ని మతాల బోధలూ అంతర్లీనంగా ఉన్నా. అంతేగాక అనేక పురాణాల ఛాయలు లీలామాత్రంగా ఈ తత్వంలో ఇమిడి ఉన్నాయి. సవితితల్లి అయ్యప్పను పులిపాలు తెమ్మంటూ అడవుల పాలుచేయడం రామాయణాన్ని గుర్తుకుతేగా, మణికంఠుడు బాల్యం కృష్ణలీలలను గుర్తుచేస్తుంది... స్వామియే శరణం అయ్యప్ప !

## 25న ఓడిసిలో అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహ ఉత్సవం

డిసెంబర్ 25 పౌర్ణమినాడు యం.కొత్తపల్లి అయ్యప్ప ఆలయము నుండి అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహ ఊరేగింపు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ సంకల్పకులు పేర్కొన్నారు.

చదవండి...
చదివంచండి...
శ్రీమణికంఠ త్రైమాసిక
ఆధ్యాత్మిక పత్రిక

# మాయమవుతున్న 'భోగం'

ఒకప్పుడు సంక్రాంతి నెల రోజుల పండుగ. ధనుర్మాసం ప్రారంభమైన దగ్గర నుండి పల్లెటూళ్లలో ఎక్కువ సందడిగా ఉండేది. ఎందుకంటే అక్కడ ఎక్కువగా ఉండేది మట్టి ఇళ్లే. ఒక ఏడాది కష్టపడిన పంట చేతికి వచ్చే రోజు. పగలల్లా పొలాలకు వెళ్లి వరిచేలు కోసి సాయంకాలానికి ఇంటికి వచ్చేవారు.

మట్టి ఇళ్లు కాబట్టి మెత్తుకోవాలి. ఎక్కడో దూరంగా ఉన్న మట్టిని తెచ్చి దంపి, జల్లించి కుండీలు కట్టి నానబెట్టేవారు. ఇంట్లో పై మ్టిని బొరిగతో గోకి ఆ తరువాత నానబెట్టిన మట్టితో మెత్తుకొచ్చేవారు. ఆరాక దానిపై మట్టి, పేడ కలిపి అలికేవారు. అలా చేయడం వల్ల అక్కడక్కడా వేసిన గాలి బీటలు కప్పుకుపోయేమి. ఇన్నీ అయ్యాక ఇంటి గోడలు ఎక్కడైనా నునుపుగా ఉంటే అక్కడ సున్నం వేసినా జారిపోతుంది కాని పట్టదు. అందుచేత అలాంటి చోట్ల పేడతో పట్లు పెట్టేవారు.



గుల్ల సున్నం లేక రాళ్ళ సున్నంతో ఇంటికి వెల్ల వేసేవారు. వెల్ల అయిన తరువాత ఇల్లంతా పేడతో చక్కగా అలికేవారు. ఆ ఇంటిని చూస్తే ఎంతో సరదా వేసేది. అరుగులకు ఎర్రమన్ను నీళ్ళల్లో కలిపి ప్రక్కలకు రాసి తెల్లని బొట్లు పెట్టేవారు. ఇలా పగలు పొలం పనులు చేసుకుంటూ సాయంత్రం, రాత్రి వేళలో సరిగా నిద్ర లేకుండా గ్రామీణ మహిళలు శ్రమ, ఓర్పుతో ఇంటిని సంక్రాంతికి తయారుచేసుకొనేవారు.

**ధనుర్మాసం ముగ్గుల కళ**

ధనుర్మాసం ప్రారంభం అయిన రోజు నుండి ఆడ పిల్లలకు ఖాళీ ఉండేది కాదు. ప్రతీవారు తమ ఇంటి ముందు వాకిలిని శుభ్రంగా తుడిచి, బకెట్లలో పేడ కలిపి చిక్కగా కళ్ళాపును జల్లేవారు. ఒకరా, ఇద్దరా ప్రతీ ఇంటి ముంగిటా ఇలాగే చేసుకునేవారు. అలా చేయడం వల్ల నేల శుభ్రంగా ఉండేది. పైగా బుగ్గి కూడా లేచేది కాదు.

అలా తయారు చేసిన ఇళ్ళను చూస్తూంటే ఎంతో ఆనందంగా ఉండేది. ముగ్గుతో తమ నేర్పుతో చుక్కల ముగ్గులు, గీతల ముగ్గులు ఇఆ తమ వాకిలి ఖాళీ లేకుండా పెట్టేవారు.

**గంగిరెద్దుల నృత్యం!**

ధనుర్మాసం ప్రారంభం అయిన దగ్గర నుండి హరిదాసులు, గంగిరెద్దులవారు, కొమ్మదాసర్లు, విప్రవినోదులు ఇలా ఒకరేమి అలా వస్తూనే ఉంటారు. వారు ఒక ఇంటి నుండి మరొక ఇంటికి కాలినడకన వచ్చేటప్పుడు ఎన్నో రకాల సూక్ష్మజీవులు వారి కాళ్ళకు అంటుతుంటాయి. అలా వారి ద్వారా ఒకరి ఇంటి నుండి మరొక ఇంటికి ప్రవేశిస్తుంటాయి. అలాంటప్పుడు రోగాలు బారినపడవచ్చు. నేలరాలిన సూక్ష్మజీవులు పాకుకుంటూ వెళ్ళేటప్పుడు ఆ ముగ్గులు దాటవలసివచ్చేది. ఆ సున్నం ఘాటుకు ఆ సూక్ష్మజవులు అక్కడే నశించేవి. అలా ముగ్గులు రోగనిరోధక శక్తిగా పనిచేస్తుంటాయి. ఆ కారణంగానే పేడతో ఇంటి ముందు నీళ్లు చల్లడం వల్ల దుమ్ము రేగదు. శుభ్రంగా ఉంటుంది. ముగ్గు ఘాటు వల్ల సూక్ష్మక్రిములు నాశనమవుతాయనే ఉద్దేశ్యంతో మనవారు ఈ ఆచారాన్ని పెట్టారు.

**కర్కాటక సంక్రమణం:**

సూర్యుడు మిధునరాశి నుండి కర్కాటక రాశిలో ప్రవేశించడాన్ని కర్కాటక సంక్రమణం అంటాము. సూర్యుడు దక్షిణం వైపు పయనిస్తాడు. ఇది దేవతలకు రాత్రి. నేల కూడా వర్షాల వల్ల చిత్తడి, చిత్తడిగా ఉంటుంది. రోగ కారకాలైన సూక్ష్మజీవులు ఎక్కువగా పుడుతుంటాయి.

వాటి వల్ల అనేక రోగాలు వస్తుంటాయి. మార్గశిర పున్నమిని కోరలపున్నమి అని కూడ అంటుంటారు. ప్రజలు ఎక్కువగా రోగాలబారిన పడుతుంటారు. వాటి నుండి తప్పించుకోవడానికే ఇంటి ముందు శుభ్రం చేయడం, ముగ్గులు పెట్టడం, ఇంటికి సున్నం వేయడం జరుగుతూ ఉంటుంది.

ధనుర్మాసం ఎక్కువగా వైష్ణవ సాంప్రదాయానికి సంబంధించినది. విష్ణాలయాలలో తెల్లవారు ఝామునే మేళతాళాలతో అర్చక స్వాములు తమ ఆలయాలకు వెళ్లి మేల్కొలుపులతో స్వామిని లేపి స్నానం చేయించి పూజలు జరుపుతారు. నైవేధ్యం పెడతారు. ఈ రోజుల్లో ఎక్కువగా చక్రపొంగలి, దద్ధోజనం, పులిహోర, వడలు ఇలా ఉంటాయి.

మేళ తాళాలు వినబడగానే పిల్లలులేచి శుచియై ఆలయం దగ్గరకు ప్రసాదానికి వెళుతుంటారు. వచ్చిన భక్తులందరూ ప్రసాదం పంచుతారు. దీన్ని 'బాలభోగం' అని అంటారు.

కన్నె పిల్లల చేత గొబ్బెమ్మలను ఆ ఇంటి పెద్ద వాళ్ళు పెట్టిస్తుంటారు. ఆవు పేడతో గొబ్బెమ్మను చేసి ముగ్గులు పెట్టి పసుపు, కుంకుమజల్లి గుమ్మడి, చేమంత పూలతో అలంకరించి పూజలు చేసి పాటలు పాడుతారు. తరువాత ఆ గొబ్బెమ్మను గోడకు గుండ్రంగా కొట్టి పిడకలాగ చేస్తారు. వ్రేలితో మధ్యన కన్నం పెడతారు. వీటిని 'భోగి పిడకలు' అని అంటారు.

**మకర సంక్రమణం**

సూర్యుడు ధనూరాశి నుండి మకరరాశిలో ప్రవేశించిన దగ్గర నుండి ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. ఇది ఎక్కువగా పెద్దలు (పితృదేవతలు) పండుగగా చేస్తుంటాం. పెద్దలు పేరు చెప్పి దానధర్మాలు, తర్పనాలు వదులుతుంటాం. ఈ ఉత్తరాయణంలో ఉపనయనాలు, యజ్ఞయాగాదులు చేస్తుంటాం. ఇది దేవతలకు పగలు అన్నమాట.

ఈ పండుగలను నాలుగు రోజులుగా జరుపుకునేవారు. మకర సంక్రమ ణానికి ముందు రోజున భోగి. ఈ రోజున తెల్లవారుజామునే ఇంటిల్లిపాది అభ్యంగన స్నానం చేస్తారు. వీధి నడిబొడ్డున కర్రలతో పెద్ద మంటలు వేస్తారు. వీటిని 'భోగి మంటలు' అంటారు.

సాయంత్రం ఇంటిలో ఉన్న చిన్న పిల్లలకు భోగిపళ్ళు (రేగుపళ్ళు) పోస్తారు. ముందు రోజునే తమకు తెలిసిన ఇళ్ళకు వెళ్లి బొట్టుపెట్టి 'భోగి పళ్ళు పోస్తాం' రండి అంటూ పిలుస్తారు.

ముత్తైదువులు రాగానే పిల్లల్ని కుర్చీలో కూర్చోబెట్టి రేగుపళ్ళతో, నానపోసిన శనగలు, పువ్వురేకులు చిల్లర డబ్బులు వేసి దిగదుడిచి పిల్లల తల మీద పోస్తారు. ముత్తైదువులు పాటలు పాడి హారతులు ఇస్తారు. ముత్తైదువుల కాళ్ళకు పసుపురాసి, మెడకు గంధం పూసి వాయినాలు ఇస్తారు. ఇలా చేయడం వల్ల పిల్లలకు చీడ పీడలు తొలగిపోతాయనే ఓ నమ్మకం.

తదుపరి సంక్రమణం, పెద్ద పండుగ. పితృదేవతల పండుగగా చేస్తాం. తరువాత కనుమ. మనతో సంవత్సరం పాటు కష్టపడి పనిచేసినందుకు పశువుల పండుగగా జరుపుతారు. పొద్దున్నే తమకున్న పశువులను శుభ్రంగా నీళ్ళతో కడుగుతారు. వంటికి నూనెరాసి నడుంపైన ముఖానికి పసుపురాసి బొట్టుపెడతారు. అలాగే వ్యవసాయ పనిముట్లను కూడా అలంకరిస్తారు. ఆ రోజు మినుముతో చేసిన గారెలు పిండి వంటగా చేస్తారు. ప్రసాదంగా పశువులకు పెడతారు.

**ముక్కనుమ**

మూడు పండుగలు వెళ్లిన నాలుగవ రోజున ముక్కనుమ అంటారు. ఈరోజు గ్రామాలలో ఉన్న గ్రామ దేవతలకు ప్రాముఖ్యతనిచ్చి ఉపారం పెడుతుంటారు.

ఈనాడు చెప్పుకోవడానికి తప్ప ఇవన్నీ కంటికి కానరావు. ఇక ముగ్గుల సంగతి చెప్పనక్కరలేదు. ఉద్యోగాలు, చదువుల్లో పడి తీరికలేకండా ఆడపిల్లలు, వారికి క్యారేజీలు కట్టే హడావిడిలో తల్లులు.

ముగ్గులు పెట్టే బాధ లేకుండా ఈనాడు రకరకాల స్టిక్కర్ల ముగ్గులు వచ్చాయి. ఎక్కడపడితే అక్కడ స్టిక్కర్లు అంటించి వేస్తే ముగ్గు అయిపోతుంది. సున్నం బాధలేదు. వాటికి బదులు వార్నిష్ రంగులు వచ్చాయి. రంగులు ఇండ్లకు అందాన్నిస్తాయి కాని ఇంట్లోని బల్లి, సాలెపురుగులు, బొద్దింకలను చంపలేకపోతున్నాయి. అందుచేతనే ఎక్కువ మంది అనారోగ్యం పాలవుతున్నారు. మళ్లీ పాతరోజులు ఎప్పుడైనా వస్తాయోమో అందరం ఎదురుచూద్దాం !

– శ్రీకాంత్ కోడూరు

# ముచ్చటగా మూడు రోజుల పండుగ సంక్రాంతి

గొబ్బెమ్మలోయ్ గొబ్బెమ్మలోయ్

ధనుర్మాసం ప్రారంభమైనప్పటి నుండి ప్రతి రోజూ ఉదయాన్నే ఇంటి ముందు రంగవల్లులు తీర్చుతారు. పెళ్లికాని కన్నెపిల్లలు తెల్లవారు జామున లేచి ఆవుపేడతో గొబ్బెమ్మలు చేసి ముగ్గుల మీద పెడతారు. గొబ్బెమ్మలకు పసుపు, కుంకుమలతో పలురకాల పూలతో పూజిస్తారు. సంక్రాంతి పండుగతో ఈ గొబ్బెమ్మలు పెట్టడం సమాప్తమవుతుంది. ఎందుకు ఇలా గొబ్బెమ్మలు పెడతారని అడిగితే, ఆవుపేడలో మనుష్యులకు వ్యాధులను కలిగించే క్రిములను నశింపజేసే శక్తి ఉందంటారు. ఈవిధంగా గొబ్బెమ్మలను ఇళ్లముందు అలంకరిస్తే ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతుందని నమ్ముతారు. ధనుర్మాస వ్రతం చేసినవారు ఆ వ్రతం సమాప్తిగా ఆండాళ్ కల్యాణాన్ని కూడా చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ రోజుల్లోనే ధాన్యలక్ష్మిని కూడా విశేషంగా కొలుస్తారు. తద్వారా లోగిళ్ళు సుభిక్షమవుతాయంటారు.

**అయికలి కల్మషనాశిని కామిని రూపిణి వేదమమే**
**క్షీరసముద్భవ మహళ రూపిణి మంత్ర నివాసిన మంత్రసుతే**
**మంగళదాయిని అంబుజవాసిని దేవగణాశ్రిత పాదయుతే**
**జయజయహే మధుసూదన కామిని ధాన్యలక్ష్మి సదా పాలయమాం.**



సంక్రాంతి తెలుగువారికి ఒక పెద్ద పండుగ. ఇది మూడు రోజుల పండుగ. మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవరోజు కనుమ, భోగిపండుగనాడు ఇళ్లముందు మంటలువేసి, పాతవస్తువులను కాల్చివేస్తారు. స్త్రీలు సాయం కాలం పిల్లలకు భోగిపండ్లు పోసి పేరంటం చేయడం ఆచారంగా వస్తున్నది. కొందరు భోగింపండుగనాడే మొదలుపెట్టి పది రోజుల పాటు బొమ్మలకొలువు పెడతారు. సంక్రాంతి పండుగ రోజున తెల్లవారు జామున లేచి కాల కృత్యాలు తీర్చుకుని, స్నానం చేసి, పెద్దల పేరు చెప్పుకుని దానధర్మాలు చేస్తే మంచి జరుగుతుందని ఒక నమ్మకం. మూడవ రోజు కనుమ, ఇది ఒక

వెళ్లి ఆ పొంగలిని పసుపు, కుంకుమలతో కలిపి నలువైపులా వెదజల్లుఆరు. దీనినే పొలిచల్లడమంటారట. అన్నపదార్థమైన ధాన్యం చేతికొచ్చి, సంపదలు చేకూరే సమయమిది. హరిదాసులూ, ఈ సంక్రాంతి రోజుల్లోనే ఇంటింటికీ వచ్చి దానధర్మాదులు స్వీకరించి, ఆశీస్సులు పలికిపోతారు. వీరికి లేదనకుండా ఎంతో కొంత దానం ఇచ్చిపంపాలి. ఎందుకంటే వీరు గ్రాహం మేలుకోరి సంవత్సరానికి ఒక్కసారి వచ్చి శుభం పలికిపోతారు. బియ్యమూ, వడ్లూ, వస్త్రాలూ ఇచ్చి పంపించాలి. వారు అమితంగా తృప్తిచెందుతారు. దానం చేసిన వారికి ఎంతో పుణ్యం వస్తుంది.

సంక్రాంతి రోజులు పర్వదినాలుగా భావించాల్సి వుంది. ఈ రోజుల్లో పితృదేవతల తృప్తి కోసం తర్పణాలు వదిలి, బూడిద గుమ్మడికాయలు దానమివ్వాలి. తద్వారా దేవతలకూ పితృదేవతలకూ

సూర్యుడు ఆరు మాసాలు దక్షిణాభిముఖంగానూ సంచరిస్తాడు. జ్యేష్టమాసం నుండి వైశాఖం వరకు ఉత్తరాయణం. సూర్యుడు ఒక్కొక్క నెల ఒక్కొక్క రాశిలో ప్రవేశిస్తాడు. అలా పన్నెండు రాశుల్లో తిరిగొచ్చేసరికి ఏడాది పడుతుంది. ప్రతి నెలా రాశి మారినప్పుడు ఆ రాశిని సంక్రమణం అంటారు. ఈ విధంగా సంవత్సరానికి పన్నెండు సంక్రాంతులున్నా వాటినన్నంటిలోకి సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన తరుణమే మకర సంక్రాంతి. ఆనందమయమైన ఈ సంక్రాంతి ఆగమనం ఆదిత్యుని దివ్యయాత్రకు సంబంధించిన పర్వదినం. సంక్రాంతి పండుగకు ఒక రూపం ఉంది. ఈ సంక్రాంతి దేవుడ్నే సంక్రాంతి పురుషుడు అంటారు. కొత్తరాశిలో ప్రవేశించినప్పుడు ఆయన సంక్రాంతి పురుషుడవుతూ వుంటాడు. ఈ సంక్రాంతి పురుషుడ్నే సంక్రమణ సూర్యడని అంటారు. ఈ సంక్రాంతి పురుషుడు ప్రతి సంవత్సరమూ ప్రత్యేక లక్షనాలు కలిగి వుంఆడు. ఏదో ఒక వాహనం మీద వస్తాడు. ఆ వాహనాన్ని బట్టి దేశానికి శుభాశుభాలుంటాయని నమ్ముతారు.

## బంజారాల ఆరాధ్యదైవం... సేవాలాల్



సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్‌ను బంజారాలు ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారు. ఈయన గుత్తి మండలం చెర్లోపల్లి నమీ పంలో జన్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. దీనితో ఇక్కడ బంజారా నేత రంజిత్‌నాయక్ కృషి వల్ల అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు. ఈ ప్రాంతానికి సేవాఘడ్‌గా నామకరణం చేశారు. రంజిత్ నాయక్ గిరిజనులను ఏకంచేసి, సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారు. ఆయన 12 ఏళ్ల క్రితం మరణించారు. ప్రస్తుతం ఆయన భార్య చంద్రకళ ట్రస్టు అధ్యక్షులుగా ఉన్నారు. సేవాఘడ్‌లో 2000 సంవత్సరం నుంచి ప్రతియేటా సేవాలాల్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహి స్తున్నారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రం నుంచే కాక తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, తదితర రాష్ట్రాల నుంచి పలువురు గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలు హాజరవుతున్నారు. సేవాఘడ్‌లో గిరిజనులు

# వైకుంఠ ఏకాదశి - జాగరణ మహాత్మ్యం

**డిసెంబర్ 21 - ముక్కోటి ఏకాదశి**



**వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఏకాదశి తిథులలో పదకొండవది. తిథి ఏకాదశులలో హరినామకీర్తనం ప్రధానం కాట్టి దీనికి హరి వాసరమనే పేరు కూడా వచ్చింది. సౌరమానం ప్రకారం జరిపే పండుగ ఏకాదశి.**

దేవతలు బ్రహ్మతో సహ వైకుంఠం వెళ్లి ఉత్తర ద్వారం దాటి శ్రీమన్నారాయణుని దర్శించి తమ బాధలను విన్నవించుకొని స్వామి అనుగ్రహం పొందారు. ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి వైకుంట దర్శనం చేసుకోవటం వల్ల వైకుంట ఏకాదశిగాను మూడు కోట్ల దేవతలతో ఈ రోజు భూలోకానికి వచ్చాడు కాబట్టి ముక్కోటి ఏకాదశిగా ప్రాశస్త్యాన్ని సంతరించుకుంది. పంచాంగ కర్తలు దీన్నే హరివాసమనీ, వైకుంఠ దినమనీ, హరాదినమని అంటారు. ధనుర్మాసంలో వచ్చే ఏకాదశే సంవత్సరంలోని ఇరవై నాలుగు ఏకాద శులలో శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. ఆషాఢ శుద్ధ ఏకాదశి ప్రథమైకాదశి. దీనికి మరో పేరు శయనైకాదశి. విష్ణువు శేషతల్పంపై శయనిస్తాడు. దక్షిణాయనం ప్రారం భమవుతుంది. కాబట్టి సూర్యుడు దక్షిణానికి కనిపిస్తాడు. ఆషాఢ బహుళైకాదశి కామికా కాదశి. శ్రావణ శుద్దేకాదశి, పుత్రైకా దశి:, బహుళ ఏకాదశి, అజైకాదశి భాద్రపదంలో వరిహైనైకాదశి మొదటిది. ఈ రోజు విష్ణువు పక్కకు తిరుగుతాడు. ఇంద్రైకాదశి ఆశయుజంలో కార్తీకంలో మొదటిది ప్రబోదినైయకాదశి, దీన్నే ఉతౌదనైకాదశి అంటారు.

ఈ రోజు విష్ణువు మేల్కొంటాడు. సూర్యుడు ఉత్తరాయణంలో సమీపిస్తాడన్న మాట. కనుక మోక్షైకా దశి అని కూడా ఈ పవిత్ర దినానికి పేరు. కృతయుగంలో 'ముర' అనే రాక్షసుడు దేవతలను, సాధువులను క్రూరంగా హింసించేవాడు. దేవతలు శ్రీమన్నారాయణునితో మొరపెట్టుకోగా భగవంతుడు వైకుంతం నుండి భూలోకానికి వచ్చి మురాసురుణ్ణి సంహరించాడు. ఈ సంహారం ఏకాదశినాడు జరిగింది. విష్ణువు వైకుంతం నుండి భూలోకానికి వచ్చి శత్రువులను సంహరించిన రోజునే వైకుంఠ ఏకాదశిగా పిలుస్నున్నారు. ఈ పర్వదినం స్వర్గద్వారం, ముక్కోటేదాశి, వైకుంఠ ఏకాదశని నామాలతో వ్యవహరించడుతూ ఈ రోజున దేవాల యాలలో ఉత్తర ద్వారదర్శనంతో శ్రీమహావిష్ణువును దర్శించిన వారికి పునర్జన్మలేదని శాస్త్రం చెబుతున్నది. శ్రీవైష్ణవాళ్వారులలో ఒకరైన నమ్మాళ్వారు ఈనాడు పరమదించడం వల్ల కూడా విష్ణువులు దీనికి విశేష ప్రాధాన్యత ఇస్తారు. తిరుమలలో ప్రాత:కాలం నుండి ప్రత్యేక ఉత్తర ద్వార దర్శనం కలుగుతుంది. దీన్నే వైకుంట ద్వారం తెరవడం ఆచారంగా మారింది. దక్షిణా యణంలో మరణించిన పుణ్యాత్ములు వైకుంఠ ద్వారం తెరచినపుడు స్వర్గంలోకి దానిగుండా ప్రవేశిస్తారని పురాణాలు చెబుతున్నాయి.

**ఏకాదశి జాగరణ మహాత్మ్యం:**

కలియుగంలో ఎవరైతే ఏకాదశి రాత్రి జాగరణ సమయంలో వైష్ణవ శాస్త్రాన్ని పఠిస్తారో కోటి జన్మలలో చేసిన వారి నాలుగు విధాలైన పాపాలు నశించిపోతాయి. ఏకాదశి తిథినాడు భక్తులు గీతశాస్త్ర పఠనంలో ఎవరైతే జాగరణ చేస్తారో వారు యమపాశం నుండి ముక్తులవుతారు. అంతేకాదు ఏకాదశి వ్రతం ఆచరిస్తారో వార నాకు సదా ప్రియులై ఉంటారు. వర్థిని జాగరణ చేసినవారు రాబోయే జన్మలో ఏర్పడే శరీరాన్ని భస్మంచేసిన వారుగాను, 'త్రిస్పృశా' జాగరణ చేసినవారు విష్ణ భగవానుని రూపంలో లీనమగుట,'బోధిని' జాగరణ చేసినవారికి అన్ని పాపాలు నశించిపోవుట జరుగుతాయి.

**య:పున:పఠతే రాత్రేగాతాం నామ సహస్రకమ్ !**
**ద్వాదశ్యాం పురతే విష్ణోనానామం నమావత:౹**
**నగచ్ఛేస్తరమస్థాన యంత్ర నారాయణ: త్వయమ్౹౹**

ఏకాదశి నాటి రాత్రి గీతాపఠనం, విష్ణుసహస్రనామం పారాయణం చేసిన వారు విష్ణుధామమును చేరుకుంటారు. రామచరితను చదువువారు యోగ్యవంతులౌతారు.

**ఏకాదశి నియమాలు :**

మౌనం, జప, శాస్త్ర పఠనం, కీర్తనం, రాత్రిజాగరణ ఏకాదశి వ్రతాలలో విశేషలా భాలను పొందుతారు. భోజనం రెండు సార్లు నిషేధం. బ్రహ్మచర్యం పాటించి భోగవస్తువులకు దూరంగా ఉండాలి. పండ్లు పాలు తాగుట వల్ల మంచి ఫలితం లభిస్తుంది. ఏకాదశి రోజున సత్యాన్నే మాట్లాడాలి. ద్వాదశి నాడు ఆకలితో ఉన్న వారికి మృష్టాన్నం దక్షిణ ఇచ్చి సంతోషపరచాలి. ముక్కోటినాడు గీతాపారాయణం, గోవిందనామ స్మరణ మోక్షప్రాప్తిని కలిగిస్తాయి. ద్వాదశి నాడు బ్రాహ్మణులకు దక్షిణ తాంబూలాదులతో సత్కరించినవారికి మరో జన్మంటూ ఉండదని భక్తుల విశ్వాసం.

– పచ్చార్ల ఆంజనేయులు నాయుడు

## డిశంబరు 12 నుండి 13 వరకు కదిరిలో మండల పూజలు

అనంతపురం జిల్లా కదిరి పట్టణం శివాలయం సమీపంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో డిశంబరు 12 నుండి 13 వరకు 39వ మండల పూజా కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు కమిటీ అధ్యక్షు, కార్యదర్శులు డా౹౹ శంకరయ్య, కె.వి.రమణ, శ్రీమని కంఠ పత్రిక ప్రతినిధితో పేర్కొన్నారు. మండలపూజ కార్యక్రమాల షెడ్యూలును విడుదల చేశారు. 12న శనివారం ఉదయం నుండి కన్నెపూజ (మొదటిసారి మాలధరించిన భక్తులు) గురుస్వామి తో పూజలు నిర్వహిస్తారన్నారు. 13న ఆదివారం గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వామిలకు పూజలు నిర్వ హించి, ఉదయం 11 గం౹౹లకు 18 సార్లు మాలధరి ంచిన గురుస్వాములకు 'గురుపూజ' కార్యక్రమం అనంతరం 3 గం౹౹లకు అయ్యప్పస్వామి రథోత్సములో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారన్నారు.

**అగ్నిగుండ ప్రవేశం :**

13వ తేది రాత్రి 9 గం౹౹లకు రథోత్సవం ముగిం చుకొని దేవస్థానానికి చేరుకుంటుంది. అగ్నిగుండం ఏర్పాటు చేసి వుండడం జనార్థన గురుస్వామి శిష్యుల్లో ఒకరైన సత్తిస్వామి ద్వితీయ కుమారుడు జయస్వామి ప్రతి యేడు అగ్నిగుండం పూజ నిర్వహించే ప్రకారం కొనసాగించి స్వామియే శరణ మయ్యప్ప అంటూ శరణములతో భక్తులు జయస్వామి అగ్నిగుండ ప్రవేశాన్ని అనుసరిస్తూ మాలధారులు గుండంలో దిగడంతో అయ్యప్పస్వామిని స్మరించుకుంటూ శరణ ఘోషలతో కొనసాగిస్తారు.తులసి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో మండల పూజ ముగుస్తుం దన్నారు. అన్నదాన కార్యక్రమములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

శ్రీకాంత్ కోడూరు, శ్రీమణికంఠ ప్రతినిధి

## ఓ.డి.చెరువులో... ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

ఓడిసి మండల కేంద్రానికి సమీపంలో యం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో నవంబర్ 25, బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయం సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక దీపోత్సవాలు నిర్వహించారు. పెయింటర్ ప్రసాద్ అయ్యప్ప స్వామి మాలాధారులకు, భక్తులకు దాదాపు 120 మందికి అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి కుంకుమ, పసుపు అర్చనలు నిర్వహించారు. భక్తాదుల శరణఘోష నడుమ కర్పూర కార్తీక జ్యోతిని అయ్యప్పస్వామి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంగులప్ప గురుస్వామి, మాలాధారులు రాఘవయ్య జయ, ట్రాన్స్‌కో శంకర, రమేష్, రాజు, శ్రీనివాసులు, రంగమ్మ, సాలెమ్మ, డ్రైవర్ శీను తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.



అయ్యప్ప ఆలయంలో జ్యోతిని చూపుతున్న గురుస్వాములు

## అయ్యప్ప పూజాసామాగ్రి అందజేసిన 'ముస్లిమ్' సోదరుడు



ఓడిసి.: మండలంలోని ఎం.కొత్తపల్లిలో వెలసిన అయ్యప్పస్వామి దేవాలయ పూజకు సామాగ్రిని మండలకో-ఆప్షన్ సభ్యుడు నిజాంవలి అందజేశారు. ఆలయంలో నవంబరు 16 నుండి డిసెంబరు 27 వరకు జరిగే పూజలకు సరిపడా సామాగ్రిని అందించారు. ప్రతి యేటా ముస్లిం సోదరుడు నిజాం అయ్యప్పస్వామి ఆలయానికి మండల కాలం (41 రోజులు) సరిపడే పూజాసామాగ్రిని అందజేయడమేగాక, పూర్తిస్థాయిలో సహకారాలు అందిస్తున్నట్లు ఆలయ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు పేర్కొన్నారు.అంతేకాకుండా శివాలయానికి పూజాసామాగ్రిని అందజేస్తూ, వినాయకచవితికి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు మండల ప్రజానీకం పేర్కొన్నారు. త్రాగునీటి సమస్య మండలంలో జటిలంగా ఉన్నందున ఆర్డీటీ సంస్థతో మండలవాసులతో, ప్రజాప్రతినిధులతో సహాయ సహకారాలు తీసుకుంటూ నీటిసమస్య తీరేవరకు అందరి తోడ్పాటు తీసుకొని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

## ఫిబ్రవరిలో ఘనంగా 'లేపాక్షి' ఉత్సవాలు... శాసనసభ్యులు బాలక్రిష్ణ



2016 ఫిబ్రవరి రెండవ వారంలో లేపాక్షి ఆలయంలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు హిందూపురం శాసనసభ్యులు బాలక్రిష్ణ శ్రీమణికంఠ ప్రతినిధికి తెలిపారు. భవిష్యత్తులో లేపాక్షి ఆయలం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ఉత్సవాలను నిర్వహించే ప్రణాళికలు రూపొందిస్నుట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలను అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని పండుగలా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## డిసెంబర్ 25న 'అవధూత ఓడిసి బాబా' జన్మదినం లేనట్లే...!

2015 నవంబర్ 1వ తేదీన ఓడిసి బాబా పరమపదిం చడంతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న నిర్వహించే ఓడిసి బాబా జన్మదినం వేడుకలను నిర్వహించడం లేదు. ఓడిసిబాబాను నాడు రాళ్ళతో కొట్టిన జనం నేడు ఆరాధించారు. పిచ్చివాడు అన్నవారే నేడు దేవుడు కొలిస్తున్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలు ఆయన్ని పూజించారు. ఓడిచెరువు మండల కేంద్రంలో రోడ్డు ప్రక్కనే ఓ వ్యక్తి కటిక నేలపై కూర్చోని నిత్యం ఏదో జపం చేస్తుండేవాడు. ప్రజలు ఆయన చుట్టూ చేరి భక్తిభావంతో పండ్లు, ఫలహారాలు అందించేవారు. వాటిని రుచిచూసి మళ్లీ తిరిగి ఇచ్చేసేవారు బాబా. మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు సైతం ఆయన దీవెనలు తీసుకొనేవారు. ఈ ప్రాంతవాసులే కాకుండా కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి కూడా వచ్చేవారు. బాబా 1982లో ఓడిచెరువు వచ్చారు. గోనెసంచి లుంగీగా చుట్టుకొని ఉండే వారు. ఎవరితోనూ మాట్లాడే వారు కాదు. భైరవ్... భైరవ్. అంటుండేవారు. ఆకలేస్తే అన్నం పెట్ట కపోతే జనంపై తిరగబడేవారు. దీనితో అతన్ని రాళ్లతో కొట్టారు. పిల్లలపై ఎక్కడ డాడి చేస్తాడోనని ఓ గోనెసంచిలో మూటగట్టి ఓ లారీలో పడేశారు. డ్రైవర్ కదిరికి తీసుకొచ్చి దించేశాడు. తెల్లారేసరికి బాబా మళ్లీ ఓడిచెరువులో ప్రత్యక్ష మయి, ఇప్పటికి 35 ఏం డ్లకు



పైనే గడిచింది. అయితే నవంబర్ 1న ఓడిసి బాబా అం దరికి దూరమవడంతో మం డల,పరిసర గ్రామాలతో పాటు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కు చెందిన భక్తాదులు శోకసంద్రంలో మునిగి పోయారు. మళ్లీ తిరిగి ప్రత్యక్షమ వుతాడేమోనని భక్తులు విశ్వా సం వ్యక్తపరుస్తున్నారు. అవధూత ఓడిసి బాబా కన్నుమూసారన్న సమాచారం తెలుసుకున్న భక్తా దులు మండల కేంద్రానికి చేరుకొని మూడు రోజుల పాటు నిద్రాహారాలుమాని శోకసంద్రంలో నిండిపోయారు. బాబా మృతదేహాన్ని హిందూపురం పార్లమెంట్ సభ్యులు నిమ్మలకిష్టప్ప, రాష్ట్ర ఐటిశాఖ మంత్రివర్యులు పల్లెరఘునాథరెడ్డి సతీమణి పల్లె ఉమా, వై.ఎస్.ఆర్.పార్టీ నేత వై.ఎస్.జగన్, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తదితర ప్రముఖులు బాబా మృతదేహానికి నివాళులు అర్పించారు.బాబా మరణంతో 41 రోజులు సమాధి, మందిర నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడంతో జన్మదిన వేడుకలు వచ్చే యేట నుంచి యధావిధిగా నిర్వహిం చనున్నట్లు తెలిపారు.

ఓం శ్రీ పరమాత్మనేనమ:
త్వమేవ మాతా చపితా త్వమేవ
త్వమేవ బంధుచ్చ సఖా త్వమేవ
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ
త్వమేవ సర్వం మమ దేవదేవ ౹౹



శ్రీమణికంఠ ఆధ్యాత్మిక, సామాజిక, త్రైమాసిక పత్రికలో కదిరి పట్టణానికి చెందిన 'శేషు ఆర్ట్స్' శేషాద్రి 'గీత' ఆధ్యాత్మిక సారాంశ వ్యాసాలను ప్రతి సంచికలో చిత్రలేఖనముతో వచ్చే సంచిక ( 2016 మార్చి - 2016 జూన్) నుండి పాఠకులకు అందించనున్నాము.

గమనిక: డిసెంబర్ 2015 -2016 ఫిబ్రవరి శ్రీమణికంఠ పత్రికలో 'శేషు' ఆర్ట్స్ 'గీత' వ్యాసాలను అనివార్య కారణాలవలన ప్రచురించలేకపోయాము. ఈవిషయాన్ని గమనించగలరు.

## వందేళ్ల వంతెన

రామేశ్వరంలో...

# పంబన్ రైల్వే బ్రిడ్జి

## సాగరంపై అపురూపమైన నిర్మాణం



హిందూమహాసముద్రంపై నిర్మించిన పంబన్ రైలు వంతెన పై ప్రయాణం ఒక అద్భుతమైన అనుభవం. వాగులు, నదులుపై కట్టిన రైతు వంతెనలపై ప్రయాణిస్తుంటేనే వళ్లు జలధరిస్తుంది. అలాంటిది సముద్రంపై వందేళ్ళ క్రితం నిర్మించిన ఈ వంతెన ఒక మహత్తరమైన నిర్మాణంగానే భావించాలి. నీలినీటి అలలపై వంతెన తేలి ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ప్రయాణం చేస్తున్న సమయంలో సముద్రం అంచుల నుంచి పైకి తేలాడి వస్తున్న అరుణవర్ణ భాస్కరుని ఉదయాద్రిపై చూడడం మరిచిపోలేని అనుభూతి. అలాగే సూర్యాస్తమయమూ పంబన్ వంతెపై ప్రయాణిస్తున్న వారికి అద్భుత ఆస్వాదనే!

పంబన్ రైలు వంతెన ప్రపంచంలోని అద్భుత నిర్మాణాల్లో ఒకటి. ఈ వంతెన సముద్రంపై రెండు కిలోమీటర్ల పొడవున నిర్మించారు. పంబన్ ద్వీపకల్పంలోని రామేశ్వరానికి, భారత భూభాగానికి మధ్య ఈ వంతెనను ఏర్పాటు చేశారు. భారతదేశంలో సముద్రంపై నిర్మించిన మొదటి వంతెన, రెండవ పొడవైన వంతెన ఇదే. (ముంబైలో బంద్రా, వర్లీలను కలుపుతూ సముద్రంపై నిర్మించిన మొదటి పొడవైన వంతెన)

**చెక్కుచెదరని పటుత్వం...**

పంబన్ రైలు వంతెనను 1914లో ప్రారంభించారు. ఈ వంతెనపై రాకపోకలు ప్రారంభమై శతాబ్దం గడిచినా.. వంఎన పటుత్వం చెక్కుచెదరలేదు. ఈ వంతెనకు సమాంతరంగా రోడ్డు మార్గం వేస్తూ... మరో బ్రిడ్జిని నిర్మించారు. జర్మనీ ఇంజనీరు షెర్జర్ సారధ్యంలో నిర్మితమైన ఈ వంతెన మరో సాంకేతికపరమైన అద్భుతమేమంటే సముద్రంలో ప్రయాణించే పెద్ద పెద్ద ఓడల ప్రయాణికి వీలుగా ఈ రైతు వంతెన మధ్యభాగం నుంచి రెండు వైపులా విడదీయబడి అటు... ఇటు పైకెత్తబడి ఉ ంటుంది. రైతు ప్రయాణిస్తున్న సమయంలో ఈ వంతెన కలిసిపోయి ఉంటుంది. ఓడలు వచ్చినప్పుడు వంతెన మధ్యలో విడిపోయి... రైతు వచ్చినపుడు తిరిగి కలిసేలా ఏర్పాటుచేసిన సాంకేతిక ప్రక్రియను కళ్లారా చూడాల్సిందే !

– పచ్చార్ల ఆంజనేయులు నాయుడు

# హిందూ దేవతలు ఎంతమంది ?

హిందూ దేవతలు 33 కోట్ల మంది ఉన్నారని చాలా మంది హిందువులు విశ్వసిస్తూ వుంటారు. యజుర్వేదం, అధ్వరణవేదం, సధపధ బ్రాహ్మణాలు వేదిక్ గ్రంథాలలో 33 దేవతలున్నారని తెలియ బడుచున్నది. వేదిక్ గ్రంథాల ప్రకారం 'కోటి' అన్న దానికి అర్తం వేరుగా ఉంటుంది. అంతేకాని సంఖ్యకాదని విశ్లేషకుల అభిప్రాయం.

పర్షియన్ రాతప్రతుల్లో దేవతల సంఖ్య 33 అని తెలియుచున్నది. సంస్కృతంలో రాసిన బుద్ధుని పుస్తకాలైన 'దివ్యవధన' 'సువర్ణ ప్రభాసహత్ర'లోని దేవతల వర్గీకరణ పట్టికలో 'త్రయ త్రిమ్స్' దేవ అన్నపదం లభించింది. 'ధన ధిమ్‌సా–లోక' అన్నపదం జాతక కథలు ఇతర పాలీరచనల్లో కలదు.

కోటి అన్నపదం ' త్రయత్రిమ్సతి'లోని కోటి అన్న పదం ఒకటికాదు. అంటే 33 కోట్లలోని 'కోటి' పదం కోటి అన్న పదానికి సర్వోత్కృష్టమైన దివ్యమైన, శ్రేష్టమైన మొదలుగ అర్థాలు వస్తాయి. ఒక రకంగా 33 సర్వోత్కృష్టమైన దేవతలని ఉద్దేశ్యం. కోటి అన్న దానికి సరైన అర్థం ఒక్కకోటి ఈ సమస్య 725 ఎడిలో కూడా ఉన్నది. శుభాకర సింహ అతని చైనా సహచరుడు ఇద్దరు కలిసి మహావ్యాకరణ సూత్రం అన్న గ్రంథంలో చైనా భాషలో అనువదించారు. కోటి అన్నదాన్ని చైనా భాషలో కోధి అని పలకటం, రాయటం జరిగింది. బుద్ధుళ్లు 7 కోట్లు కాదని కేవలం ఏడు శ్రేష్టమైన బుద్ధుళ్లని, చారిత్రాత్మక బుద్ధుడు 7వ వాడైతే మిగతా ఆరుగురు బుద్ధులు అంతకుముందే ఉన్నవారు. టిబెట్ విద్వాంసులు ఎవరైతే సంస్కృతం నుండి టిబెటిన్‌లోకి అనువదించారో వారు కోటి అన్నదానికి తరగతి రకం, శ్రేణి అర్థాలు ఉ ంటాయని తెల్పారు. శతపధ బ్రాహ్మణాల్లో (4.5.7.2) ముప్పై ముగ్గురు దేవుళ్ల గురించి స్పష్టీకరించడం జరిగింది.

8వ సుస్ (అష్టదిక్పాలకులు)+11రుద్రులు+ 12 ఆదిత్యులు + 2 స్వర్గము, భూమి,(8+11+12+2=33) దేవతలునాగరికతకు చిహ్నాలు మనసు పవిత్రంగా ఉండాలి. చేతులు ఇతరులకు సహాయపడేవిగా ఉండాలన్నదే మానవత్వానికి మూల ఉద్దేశ్యం.

– పచ్చార్ల ఆంజనేయులు నాయుడు

# గోవులకూ మంత్రి...!



ఈతని పేరు ఒతారామ్ దేవాసి. అందరూ ఈయన్ని 'భోపాజీ' అని పిలుస్తుంటారు. 'భోపాజి' అంటే పూజారి అని అర్థం. ఈయన వయస్సు 48 సంవత్సరాలు. ఈయన వేషధారణ చూస్తుంటే గోవుల కాపరిలా అనిపిస్తున్నారు కదా... అసలు విషయం తెలిస్తే మీరింకా ఆశ్చర్యపోతారు. ఈయన సాక్షాత్తు మంత్రిగారు. మంత్రిగారంటే మామూలు మంత్రిగారు కాదండోయ్. సాక్షాత్తు గోవుల శాఖామంత్రి గారు. ఇదేమిటని ఆశ్చర్యపోతున్నారా ? ఈయన మనద దేశంలోనే మొట్టమొదటి గోవుల శాఖామంత్రి. ఈ మంత్రిత్వ శాఖకు తొలిసారిగా శ్రీకారం చుట్టిన రాష్ట్రం రాజస్తాన్.దేవాసి ఆ రాష్ట్ర మొట్టమొదటి గోవుల మంత్రి. ఒతారామ్ పశువుల మీద ఆధారపడి జీవించే రారిస్ అనే తెగకు చెందిన వారు. ఆవుల కాపరిలా ఆయన వేషధారణ ఉంటుంది. తలపై ఎర్రని టర్బన్ ధరిస్తారు. పైన తెల్లని కందువాలాంటిది కప్పుకుంటారు. చెవులకు పోగులుంటాయి. చేతిలో ఒక లాఠీ ఉంటుంది. ఎక్కడకు వెళ్లినా అదే వేషధారణతో వెడతారు. తన మంత్రిత్వ శాఖకే కాదు ముఖ్యమంత్రి కార్యాలయానికి కూడా ఒతారామ్ అదేవిధంగా వెళతారు. ఆయనకు 'గోపాలన్ మంత్రి' అని పేరు. గోవులను కాచే వారిని గోపాలడనడం మనందరికీ తెలిసిందే. అందుకే ఆయనను గోపాలన్ మంత్రిగా పేర్కొంటారు. అక్టోబర్ 2014లో ఒతారామ్ డైరీ అండ్ దేవస్థానం శాఖా మంత్రిగా అధికారపగ్గాలు చేపట్టారు. దానితో పాటు అదనంగా 'గోపాలన్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలను కూడా ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. వీటితో పాటు రాజస్థాన్ గోసేవా కమీషన్, గోసంరక్షణా డైరెక్టరేట్ బాధ్యతలను కూడా ఆయన చూస్తున్నారు. హిందువులు గోవులను ఎంతో పవిత్రంగా భావిస్తారు, పూజిస్తారు. తనకప్పగించిన గోసంరక్షణా బాధ్యతల పట్ల ఆయన ఎంతో ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఏడారి రాష్ట్రంలో గోసేవా సంరక్షణ చేపట్టడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడిని కలిసి కేంద్రంలో గోసంరక్షణకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని తెలపాలనుకుంటున్నట్లు చెప్పారు. గోసంరక్షణకు ప్రతి రాష్ట్రంలో ప్రత్యేకంగా గోవుల మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేయాలని, అందుకు రాజస్థాన్ రాష్ట్రం స్ఫూర్తిగా నిలబడుతుందని దేవాసి అన్నారు. మిగతా పశుసంపదలాగా కాకుండా, గోవులు, ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కలిగిఉన్న దని ఆయన అభిప్రాయపడ్డారు. గోవధను నిషేధించాలని నరేంద్రమోదీని కోరనున్నట్లు చెప్పారు. అవసరమైతే దీనికోసం ప్రత్యేక చట్టం చేపట్టమని కూడా మోదీని కోరతానని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గోసంరక్షణ కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేస్తానని తాను ఇచ్చిన మాటను రాజస్థాన్ ముఖ్యమంత్రి వసంధరా రాజే నిజం చేశారు. అయితే కొత్త శాఖలను ఏర్పాటు చేసే రాజ్యాంగ హక్కు రాష్ట్రాలకు లేకపోవడంతో ఈ మంత్రిత్వ శాఖను 'డిపార్ట్‌మెంట్' గా మార్పు చేశారు.

– శ్రీకాంత్ కోడూర్

**దేశభక్తుల బొమ్మలు అద్దిన బాలుడు.... నందగోకులుడు**











నందగోకుల శరన్‌రెడ్డి
(గాజుకుంటపల్లి) 9వ తరగతి,
వేదవ్యాస స్కూల్, కదిరి



**జన్మదిన శుభాకాంక్షలు**

**డిసెంబరు 29వ తేదీన పచ్చార్ల జయమణికంఠ నాయుడు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు....**

**తల్లి : పార్వతి**
**తండ్రి : పచ్చార్ల ఆంజనేయులు నాయుడు**

అమ్మమ్మ : ఈశ్వరమ్మ
తాతయ్య : సిద్దాపక్కీరప్ప నాయుడు

పెద్దమ్మ : ఇందిరమ్మ
పెద్దనాన్న : వై. రామక్రిష్ణ
పిన్ని : అరుణ, చిన్నాన్న : లక్ష్మీపతి

అక్క : పచ్చార్ల హరితశ్రీ
అన్నయ్యలు : యశ్వంత్ కార్తీక్

మావయ్యలు:
సిద్ధాహరినాయుడు
సిద్ధామనోహర్‌నాయుడు
సిద్ధా రమేష్‌నాయుడు

అత్తమ్మలు :
మంజుల, మౌనిక, భారతి

**మా అన్న కుమారుడు పచ్చార్ల జయమణికంఠ నాయుడు**

**డిసెంబర్ 29న జన్మదినం జరుపుకుంటున్న సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు**





**మీ... బాబాయి :**
**పచ్చార్ల సురేష్ నాయుడు**
**యానిమేషన్ డైరెక్టర్ (కార్టూన్ ఫిలింస్)**
**హైదరాబాద్**

**క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు...**

| | | | |
|---|---|---|---|
| యన్.సుబ్బరాయుడు, హెచ్.డబ్ల్యూ.ఓ. బి.సి.హాస్టల్, ఓడిచెరువు. | అంజినప్ప, హెచ్.డబ్ల్యూ.ఓ. బి.సి.హాస్టల్, మిట్టపల్లి | రామాంజినాయక్, హెచ్.డబ్ల్యూ.ఓ. బి.సి.హాస్టల్, గౌనిపల్లి | నరసింహారెడ్డి, హెచ్.డబ్ల్యూ.ఓ. బి.సి.హాస్టల్, కొండకమర్ల. |

**సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, ఓ.డి.చెరువు మండల శాఖ**

**డిసెంబరు 6న అంబేద్కర్, జనవరి 30 గాంధీ వర్ధంతి సందర్భంగా శ్రీమణికంఠ పత్రిక సిబ్బంది నివాళులు**

**జనవరి 12 వివేకానంద, ఫిబ్రవరి 7 రామక్రిష్ణ పరమహంస జయంతి సందర్భంగా శ్రీమణికంఠ పత్రిక సిబ్బంది శుభాభివందనాలు...**

జనవరిలో గానగంధర్వుడు 'జేసుదాస్' జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు... – ఎడిటర్

# అమ్మ... కమ్మని అనుభూతి



ఉపాధ్యాయాన్ దశాచార్య ఆచార్యాణాం శతం పితా సహస్రంతు పిత్రూన్ మాతా గౌరవేణాతి రిచ్చతే !

పది మంది అధ్యాపకుల కన్నా ఒక ఆచార్యుడు, వంద మంది ఆచార్యుల కన్నా తండ్రి, వేయి మంది తండ్రులకన్నా తల్లి అధిక గౌరవనీయురాలని మనస్మృతి చెబుతుంది. 'మాతృదేవోభవ' అంటూ అందరికంటే ముందు తల్లికి పెద్దపీట వేయడం మనశాస్త్రాలు మనకు నేర్పాయి. 'మాతాపృధ్వీ' అన్న వేద వాక్యం. జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ' అన్న వాక్యం అమ్మ లోని గొప్పదనాన్ని తెలియజేస్తాయి.

భారతమాత, భూమాత, దేశమాత, గంగామాత, వేదమాత, గోమాత ఇలా మన సంస్కృతిలో మాతృ భావనకే అధిక ప్రాధాన్యం. అమ్మ అమృతమయి, అందుకే భారతీయసాహిత్య అమ్మనిలా సంభావించింది.

విద్య కొరకు, సంపద కొరకు, శక్తి కొరకు అమ్మను ఆరాధిస్తాం. కాశీఖండంలో శ్రీనాథుడంటారు

'సర్వతీర్థంబుల కంటె సమధికంబు
పావనంబైన జనయిత్రి పాదజలము
వర తనూజ నఖిల దేవతలకంటె
జనని యెక్కుడు నన్నుతాచార నరత"

అంటూ చెప్పిన పద్యం తల్లిని సర్వోన్నత స్థానంలో నిలిపింది. మాతృదాస్య విమోచనం కోసం అమృతం తెచ్చాడు గరుడుడు. తల్లి మాటను మన్నించిన ఆదిశంకరాచార్య, తల్లి కోరికను తీర్చిన శివాజీ, తల్లి బోధలు జీర్ణించుకున్న స్వామి వివేకానంద మనకు ఆదర్శప్రాయులు.

ఆదిశంకారాచార్యులు తన తల్లి దాకా నడిచి వెళ్లి స్నానం చేయడం కష్టంగా వుందని, పూర్ణానదినే ఇంటి దగ్గరకు రప్పించి మాతృప్రేమను చాటి చెప్పిన మహా మహితాత్ముడు.
తల్లిని గౌరవించినవరు కాబట్టే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

'కోట్ల వరహాలు ఋణముగా కుమ్మరించినా
వేంకటేశుని కొనిన కుబేరుడైన
యుగయుగాలుగా తన వద్దనున్న ద్రవ్య
మంత వెచ్చించి కొనలేని దమ్మ ప్రేమ"

ఆధునిక కవులలో మల్లెపూల అమ్మ ప్రేమ గురించి రాసిన పద్యం ఇది.

అమ్మ అరచేతి స్పర్శయే అన్నమయ్యె
అమ్మ హృదయమ్ము పొంగి క్షీరాన్నమయ్యె
అమ్మ పాదాలు యతియు ప్రాసమునయెయ " అన్నారు గరికపాటి.

అమ్మంటే ఓ కౌసల్య. అమ్మంటే ఓ దేవకి, అమ్మంటే ఓ జిజియాబాయి అమ్మంటే ఓ పుత్లీబాయి అన్నారు డా॥ తిరునగరి.

"ప్రపంచాధినేత అయినా
సేద తీరేది తల్లి ఒడిలోనే"
'ఎంతటి రారాజైనా
తల్లి ప్రేమలో తడిసినవారే."
'ఎన్ని బొమ్మలిచ్చినా ఆగని ఏడుపు
అమ్మచేతి స్పర్శతో మటుమాయం"

అంటూ తల్లి గొప్పదనాన్ని వక్కాణించారు మన వారు. ఎవరెంత చెప్పినా తల్లి ప్రేమను సంపూర్ణంగా వ్యక్తీకరించడం సాధ్యపడదు. ఇలా కవులు అమ్మ గురించి రకరకాల అనుభవాలను కవితాత్మకంగా వర్ణించినా, అమ్మ ప్రేమలో తడిసిన వారి అనుభూతి మాటలకందని తీయని అనుభవం.

– శ్రీకాంత్ కోడూరు

# మాయ ఒక భ్రాంతి

## జనవరి 5వ తేది రమణమహర్షి జయంతి



నేను నాది అనుకోవడమే మాయ. కనబడే దృశ్య ప్రపంచమంతా మాయే. అంటే కనులు మూసినపుడు కనబడేదే సత్యం. కళ్లు తెరిస్తే మళ్లీ దృశ్య ప్రపంచంలోని వాసనలు, ఆకర్షణలు మనిషిని చుట్టుముడతాయి. దానినే 'మాయ' అంటాం. 'మాయాశక్తి ప్రభావం నన్ను కూడా అప్పుడప్పుడు బాధిస్తోంది అని సమర్థ సద్గురు షిర్డీసాయిబాబా ఓ సందర్భంలో అంటారు. దీనిని బట్టి మాయాశక్తి ప్రభావం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

సహజంగా ప్రతి వారు మాయను గురించి తెలుసుకోవాలని కుతూహల పడతారు. అంతేకాక మాయ అనేది ఎవరికి ? అని క ఇంచత్తమయినా ఆలోచించరు. ఇదే అవివేకం. మాయ నీకు అన్యంగా ఊహకు అందనిదికాదు' అంటారు భగవాన్ రమణ మహర్షి. ఆయన జీవిత చరిత్రలోని ఓ సంఘటన ఈ సందర ్భంగా స్ఫురణకు తెచ్చుకోవాలి.

ఒకసారి రమణులవారి వద్ద ఫ్రెంచ్ దేశీయుడొకరు వచ్చారు. 'స్వామీ! మాయ అంటే ఏమిటి ?' అని ఆయన రమణ మహర్షిని ప్రశ్నించారు. స్వామి మౌనం వహించారు. అయినా ఆ భక్తుడు పట్టువదలకుండా అదే ప్రశ్న అడుగుతూ వచ్చారు. మూడు రోజులపాటు స్వామివారు పెదవి విప్పలేదు. ఆ భక్తుడు విసిగిపోయి రమణులవారికి చెప్పడం ఇష్టం లేదు కాబోలు అని తన ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఆ రోజున అప్పటి భారత రాష్ట్రపతి, ప్రసిద్ధి తత్త్వవేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ భగవాన్ దర్శనం కోసం వచ్చారు.

దర్శనానంతరం రాధాకృష్ణన్ బయలుదేరారు. ఆయనకు వీడ్కోలు చెప్పేందుకు అంతా ఆయన వెంట బయలుదేరారు. స్వామివారి సన్నిధిలో ఆ ఫ్రెంచ్ భారతీయుడు తప్ప ఇంకెవరూ లేరు. స్వామి చిరునవ్వుతో ' మీరు మూడు రోజుల నుండి మాయ అంటే ఏమిటి అని అడుగుతున్నారు. ఇప్పటికైనా సమాధానం దొరికిందా ?' అని ఆ వ్యక్తిని మళ్లీ ప్రశ్నించారు. తిరిగి ఆయనే 'ఇప్పుడు మనవాళ్లంతా ఎక్కడికి వెళ్లారు ?' అని అడిగారు. 'ఉపరాష్ట్రపతికి వీడ్కోలు ఇవ్వడానికి' అని ఆ వ్యక్తి బదులిచ్చాడు.

' ఆ... అదే మాయ అంటే. ప్రత్యక్షంగా చూశారు కదా' అన్నారు రమణమహర్షి నవ్వుతూ, ఆ విదేశీయుడు ఊరకే గుడ్లప్పగించి చూస్తున్నాడు. భగవాన్ అది గ్రహించి 'అర్థం కాలేదా? వీరంతా అన్నిటినీ వదిలామని, మోక్షమే కావాలని అంటారు. తాము వచ్చినపని మరిచిపోయి గొప్పవాళ్ళ చుట్టూ మూగుఆరు. అంటే ఈ లోకంలోకి వచ్చిన పని మరచిపోయి వేటికోసమో వెంపర్లాడుతుంటారు. ఇంతకంటే మాయ ఏముంటుంది ?' అన్నారు.

అప్పటికి ఆ విదేశీయుడికి తత్వం బోధపడింది. 'తనను తాను తెలుసుకోవడమే జీవితాశయం. అది విస్మరించడమే మాయ. అంతేనా స్వామీ ! అన్నాడు సంబరంగా.

'అవును అదే... అదే' అని భగవాన్ నొక్కి చెప్పారు.

జన్మరాహిత్యానికి మానవ జన్మే అత్యుత్తమ సాధనమని, అదే మనుజుడి లక్ష్యం కావాలని, అది మరచినవాడు 'మాయ' ప్రలోభానికి లోబడినట్టేనని రమణులవారు అందించిన సందేశంగా మనం గ్రహించాలి.

– శ్రీకాంత్ కోడూర్

# కారణజన్ముడు కార్తికేయుడు

## డిసెంబర్ 17న సుబ్రమణ్యం షష్ఠి



తారకాసురుడనే రాక్షసుడు వర గర్వంచేత విజృంభించి లోకాలను అల్లకల్లోలం చేస్తూ ఇంద్రాది దేవతలను భయపెట్టసాగాడు. బ్రహ్మదేవుడు కూడా ఏమీ చేయలేని స్థితిలో శివుని కుమారుడు తప్ప వేరెవ్వరూ ఆ రాక్షసునితో తలపడలేరని చెప్పాడు. దేవతలంతా కుమారసంభవానికి ఎదురుచూశారు. కుమారస్వామి జననం,కుమారసంభవంగా లోక ప్రసిద్ధిని పొందింది. శివపార్వతులోకసారి ఏకాంతంలో ఉండగా ఇంద్రుడు గ్రహించి తనను మించిన ప్రభావంగల పుత్రుడు వారికి జన్మిస్తాడేమోనని భయపడి క్రీడాభంగం కావించాలని నిర్ణయించుకుని వారి క్రీడకు అంతరాయం కలిగించమని అగ్నిదేవుణ్ణి పంపిస్తాడు. అగ్నిని చూడగానే శివపార్వతుల ఏకాంతానికి భంగం కలుగుతుంది.

పార్వతి ఈ విషయాన్ని గ్రహించి కోపగించి అగ్నిదేవునితో భూమిపై పడిన శివుని వీర్యాన్ని ధరించమని శపిస్తుంది. అగ్ని కొంతకాలం ధరించిన తర్వాత తాను ఆ శివతేజస్సును భరించలేక గంగ దగ్గరకు వెళ్లి నీవు ధరించదగినదానవు కాబట్టి నీవు ఈ వీర్యాన్ని ధరించి తనను రక్షించమని కోరతాడు. గంగ అందుకు ఒప్పుకొని ఆ గర్భాన్నైతే తాను ధరించింది కానీ కొంతకాలానికి ఆమెకు కూడా అది దుర్భరం కాసాగింది. దానితో ఆ రేజస్సును రెల్లుగడ్డిలో విడిచిపెట్టింది. అక్కడి నుంచి సూర్యరశ్మికి పెరిగి బాలుడు ఉదయించాడు. ఆ బాలుడే కుమారస్వామి. ఇతడిని చూసి దానవులు ఆశ్చర్యపోయారు. కృత్తికాదేవతలు ఇతనిని పాలిచ్చారు.

దేవతలు కుమారస్వామిని సేనాధిపతిగా చేసుకుని తారకాసురునిపై యుద్ధానికి పంపించారు. మహా ఘోరయుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో రాక్షసులు హతులైనారు. తారకాసురుడిని కుమారస్వామి సంహరించాడు. ఈ మహత్కార్యాన్ని నెరవేర్చిన దేవతలకు ఆనందాన్ని కలిగించాడు. కుమారస్వామి దేవతల సైన్యాధిపత్యాన్ని వహించడానికి వెనుక ఒక కథ ఉంది. ఆరు ముకాలను ధరించి శోభిస్తున్న కుమారస్వామిని చూడడానికి పార్వతి, శివుడు ఇతర దేవతలు వచ్చి ఇతని బాల్యచేష్టలకు అబ్బురపడి ఎవరి దగ్గరకు వస్తాడో, అని ఆడిస్తూ ఉండగా ఆ బాలుగు అన్ని రూపాయలు ధరించి అందరి దగ్గరకు వచ్చాడు. ఈ ప్రభావానికి ఆశ్చర్యపడి వారంతా సైన్యాధిపత్యాన్ని ఇచ్చినట్లు స్కాందపురాణం వల్ల తెలుస్తున్నది.

కుమారస్వామి శూరపద్మాసనుడు అనే రాక్షసుణ్ణి వధించినందుకు మెచ్చుకొని ఇంద్రుడు తన కుమార్తె అయిన దేవసేననిచ్చి వివాహం చేశాడు. శాఖుడు, విశాఖుడు, నైగ మేషుడు, పృష్టజుడు అనేవారు కుమారస్వామి పుత్రులు. కుమారస్వామికి ఆరుగురు కృత్తికలు పాలివ్వడం వల్ల కార్తికేయునే పేరు వచ్చింది. ఆరు ముఖాలతో ఒక్కోసారి అతడు పాలను పానం చేశాడు కాబట్టి షణ్ముఖుడైనాడు. స్ఖలితమైన రేతస్సు వలన పుట్టినవాడు కాబట్టి స్కందుడనే పేరు కలిగింది. మంచి బ్రహ్మజ్ఞానం కలిగినవాడైనందువల్ల సుబ్రహ్మణ్యుడైనాడు. సు అంటే పరిపూర్ణత అని అర్థం.

సృష్టించే బ్రహ్మకంటే పరిపూర్ణతత్వంతో కూడుకున్న సుబ్రహ్మణ్య స్వరూపాన్ని పరబ్రహ్మతత్వంగా కుమారతంత్రం తెలియజేసింది. శ్రీలంక, మలేషియా దేశాలలో సుబ్రహ్మణ్య ఆరాధన జరుగుతున్నది. పళని, పళముదిర్‌చోలై, త్రిపురకుంస్రం, తిరుత్తణి, సుబ్రహ్మణ్యన్ వంటి ఎన్నో సుబ్రహ్మణ్యస్వామి వెలసిన పుణ్యక్షేత్రాలు మనదేశంలో విలసిల్లుతున్నాయి.

– పచ్చార్ల ఆంజనేయులు నాయుడు

**మాలలు వేసిన మా గురుస్వామికి పాదాభివందనం నమో నమ:**



**జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పాదాభివందనం నమో నమ:**



– ఎడిటర్

**పార్వతీపుత్రా నమోనమ: పరమశివా పుత్ర నమో నమ:**

**వావర్‌మిత్రా నమో నమ: శబరీగిరీష నమో నమ:**



# దేవుడు ఆకాశానికి ... భూమికి ప్రభువు...

## జనవరి 25 క్రిస్మస్



మీరు దేవుని గురించి సత్యాన్ని అంటే ఆయనెవరు, ఆయన ఇష్టాఇష్టాలు ఏమిటి, ఆయన సంకల్పమేమిటి వంటి విషయాలను తెలుసుకోవాలనుకుంటున్నారా? యెహోవా దేవుడు తన గురించిన సత్యమంతా బైబిల్లో రాయించాడు. అలాగని, బైబిలును చదివి, ఆ సత్యాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడం అందరివల్లా కాదు. ఎందుకని? ఎందుకంటే, అలాంటి ఆధ్యాత్మిక సత్యాన్ని గ్రహించడం ఒక అరుదైన అవకాశం. అది అందరికీ దొరికేది కాదు. దీని గురించి యేసు ఏమి చెప్పాడో పరిశీలిద్దాం...

మత్తయి 11:25 చదవండి.

'ఆ సమయంలో యేసు చెప్పినదేమనగా' అనే మాటలతో ఆ వచనం మొదలవుతుంది. అంటే యేసు ఇప్పుడు మాట్లాడబోయేది బహుశా అంతకుముందు జరిగిన దాని గురించి కావచ్చు. తాను ఎన్నో అద్భుతాలు చేసిన మూడు గలిలయ పట్టణాల్లో సత్యానికి స్పందించని ప్రజలను ఆయన అంతకుముందే గద్దించాడు. (మత్తయి 11.20-24) అయితే, 'యేసు చేసిన అద్భుతాన్ని చూసి కూడా ఆయన చెప్పిన సత్యాన్ని స్పందించని ప్రజలుంటారా ? అని మీకు అనిపించవచ్చు. వాళ్ళ మొండి వైఖరి వల్లే వాళ్లు స్పందించలేదు. - మత్తయి 13.10-15.

బైబిల్లోని ఆధ్యాత్మిక సత్యాన్ని అర్థం చేసుకోవాలంటే మనకు రెండు విషయాలు అవసరమని యేసుకు తెలుసు. మొదటిది దేవుని సహాయం, రెండోది సరైన హృదయ వైఖరి, యేసు ఇలా వివరించాడు. తండ్రి ఆకాశానికి, భూమికి ప్రభువా, నీవు జ్ఞానులకు, వివేకులకు ఈ సంగతుల్ని మరుగుచేసి పసిబాలలకు బయలుపర్చావని నిన్ను స్తుతిస్తున్నాను. బైబిల్లోని ఆధ్యాత్మిక సత్యాన్ని గ్రహించడం అరుదైన అవకాశమని ఎందుకు అనుకోవాలో మీకు అర్థమవుతుందా ? యెహోవా దేవుడు ఆకాశానికి, భూమికి ప్రభువు, సత్యాన్ని ఎవరికి బయల్పర్చాలో, ఎవరికి మరుగుచేయాలో నిర్ణయించుకునే హక్కు ఆయనకు ఉంది. అలాగమని దేవుడు పక్షపాతం చూపించడు. అయితే సత్యాన్ని ఎవరికి బయల్పార్చాలి. ఎవరికి మరుగుచేయాలి అనేదాన్ని ఆయన దేని ఆధారంగా నిర్ణయిస్తాడు?

యెహోవాకు వినయంగా ఉండేవాళ్లంటే ఇష్టం, అహంకారులంటే ఆయనకు ఇష్టం లేదు. (యాకోబు 4:6) ఆయన 'జ్ఞానులకు, వివేకులకు' సత్యాన్ని మరుగుచేస్తాడు. అంటే సొంత తెలివితేటల మీద ఆధారపడుతూ, దేవుని సహాయం తమకు అక్కర్లేదనుకునే గర్విష్టులైన ఈ లోకజ్ఞానులకు, విద్యావంతులకు ఆయన దాన్ని వెల్లడిచేశాడు. (1 కొరింథీయులు 1:19-21) కానీ ఆయన దాన్ని 'పసిబాలలకు' వెల్లడిచేస్తాడు. అంటే చిన్న పిల్లల్లా వినయంతో, నిజంగా తెసుకోవాలనే కోరికతో తన సహాయాన్ని ఆర్థించే వాళ్లకు వెల్లడిచస్తాడు. (మత్తయి 18:1-4:1 కొరింథీయులు 1:26-28) దేవుని కుమారుడైన యేసు ఈ రెండు రకాల ప్రజల్నీ చూశాడు. ఆయన సందేశాన్ని విద్యావంతులైన,గర్విష్టులైన మతనాయకులు అర్థం చేసుకోలేదు గానీ, వినయస్థులైన జాలర్లు అర్థంచేసుకున్నారు. (మత్తయి 4:18-22, 23:1-5) అపోస్తలుల కార్యములు 4:13) అయితే, నిజమైన వినయం చూపించిన కొందరు సంపన్నులైన విద్యావంతులు కూడా యేసు శిష్యులయ్యారు. లూకా 19:1,8 అపోస్తులుల కార్యములు 22:1-3.

**మొదట్లో అడిగిన ప్రశ్న దగ్గరకు మళ్లీ వెళ్దాం :** మీరు దేవుని గురించిన సత్యాన్ని తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే, ఈ లోకంలో తెలివైనవాళ్లమని అనుకునే వారి మీద దేవుని అనుగ్రహం ఉండదని తెలుసుకున్నప్పుడు మీరు ఊరటపొంది ఉంటారు. నిజానికి లోకపరంగా తెలివైనవాళ్ల చిన్నచూపుకి గురయ్యే వినయవస్తుల మీద ఆయన అనుగ్రహం ఉంటుంది. మీరు సరైన వైఖరితో వినయంగా దేవుని వాక్యాన్ని అధ్యయనం చేస్తే ఆయన మీకు కూడా సత్యం గురించిన అవగాహన అనే అమూల్యమైన బహుమానం ఇస్తాడు. ఆ సత్యాన్ని గ్రహిస్తే మీ జీవితానికి ఒక అర్థం చేకూరుతుంది. దేవుడు త్వరలో తీసుకొస్తానని మాటిచ్చిన నీతి విలసిల్లే కొత్త లోకంలో నిరంతర జీవితం అనే అసలు సిసలైన జీవితం మీ సొంతమవుతుంది.

– కొత్తపల్లి శివయ్య

# అమెరికాలో జైహింద్

## జనవరి 26 రిపబ్లిక్ డే

జనవరి 26న గణతంత్ర దినోత్సవం... మరి అమెరికాలో జరిగే మన జెండా సంబరాలు తెలుసా? రాజ్యాంగం పిల్లలకు కల్పించిన హక్కులేంటో తెలుసా ? ఆ విశేషాలు తెలుసుకుందాం...!

దేశములో జనవరి 26న గణతంత్ర దినోత్సవాలు జరిపే విధంగానే అమెరికాలో కూడా ఒక చోట మన రిపబ్లిక్ డే సంబరాలు ఎంతో కోలాహలంగా చేస్తారు. అదే టెక్సాస్‌లోని డల్లాస్ నగరం. అక్కడి మెథడిస్ట్ యూనివర్శిటీ ప్రాంగణం ఈ వేడుకలకు వేదికగా నిలుస్తుంది. భారత గణతంత్ర దినోత్సవానికి ముందు రోజు సుమారు వెయ్యి మంది కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తారు. అయిదేళ్ల పిల్లల నుంచి 65 ఏళ్ళ పెద్దల వరకు ఇందులో పాల్గొంటారు. మనదేశ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలు కళ్లకు కట్టేలా నృత్యాలు, నాటకాల ప్రదర్శనలతో అతిథులను కట్టిపడేస్తారు. దేశభక్తి గీతాలను ఆలపించి ఔరా! అనిపిస్తారు. ఇక రిపబ్లిక్‌డే రోజు మన జాతీయ గీతంతోపాటు గౌరవ సూచకంగా అమెరికా జాతీయ గీతం చదివి జెండా వందనం చేస్తారు. వీధుల్లో తిరుగుతూ 'వందేమాతరం' జైహింద్ నినాదాలు చేస్తారు. ఈ కార్యక్రమాన్ని 'ఇండియా డే'గా పిలుస్తారు. వేలాది మంది పాల్గొనే ఈ వేడుకలు 'ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్' వాళ్లు గత 39 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ప్రవాస భారతీయులకు దేశభక్తి పెరగాలనే ఈ కార్యక్రమాన్ని చేపడతారట!

- మన భారత రాజ్యాంగాన్ని హిందీ, ఇంగ్లీషు భాషల్లో చేతితో అందంగా రాశారు. మూల ప్రతులను పార్లమెంటు గ్రంథాలయంలో భద్రపరిచారు.

**మన హక్కులు :**

- ఈ రోజు నుంచే మన రాజ్యాంగం అమలులోకి వచ్చిందని తెలుపగా, మరి రాజ్యాంగం పిల్లలకు కూడా కొన్ని హక్కులు కల్పిలంచింది.
- దేశంలో చిన్నారులు ఆరు నుంచి పద్నాలుగేళ్ళ వరకు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా ప్రాథమిక విద్య పొందవచ్చు.
- పిల్లలందరికీ తమ భావాల్ని స్వేచ్ఛగా బయటికి చెప్పే హక్కుంది
- పద్నాలుగేళ్ళలోపు పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే శిక్షార్హులే.
- కొంత సమయం ఆడుకోవడానికి, వినోదం పొందానికి కూడా హక్కుంది.

– శ్రీకాంత్ కోడూర్, సహాయసంపాదకులు

# కొత్త పొద్దు పొడుపు నవ ఆశల వెలుగు చూపు

**2016 నూతన సంవత్సర శుభాకాంక్షలతో...**

మనలోగల చైతన్య ప్రవాహం బాహ్య జగత్తులోని చైతన్య ప్రవంతికన్నా భిన్నం కాదని అనుభూతిపొందిన నాడు, మన సుఖదు:ఖాలు ఆనందమనే పొడుగాటి దారానికి గుచ్చిన పూలలాగా గోచరిస్తాయి.

**- విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్**

మబ్బులు ముసిరి... హరివిల్లు మెరిసి... తొలకరి చినుకులు పుడమి పొత్తిళ్లలోకి ఒదిగిపోతే... పొలాలన్నీ హలాల దున్నండి. గుల్లబారిన భూమి ఎదపై అదును, పదును చూసి విత్తు జల్లండి. పాదుచేసి ఎరువు, నీరు పెట్టండి. పొద్దు తిరుగుతుంటుంది. వెలుగుచీకట్లలో కాలం కరుగుతుంటుంది. విత్తు చిట్లి అంకురం ధరణిని చీల్చుకుంటూ ఆకాశం వైపు చూస్తుంది. దినకరుడు తన పని తాను చేసుకుంటూ పోతుంటే అంకురమే మొక్క అవుతుంది. ఆ మొక్క మానుగా ఎదుగుతుంటుంది. పూలు, కాయలు, పంటసిరులు అందిస్తుంది. ఈ చక్రంలో ఎక్కడా ఓర్పు, నేర్పులకు విసుగువిరామం ఇవ్వకండి. ప్రకృతి అద్భుతమైన పాఠం నేర్పుతుంది. పనితీరును బట్టి చూపుతుంది. కాలమహిమను ఎరుకపరుస్తుంది. జీవితపు ఒడుదొడుకులు గుణపాఠాలై నిలుస్తాయి.

కాలచక్రభ్రమణంలో ఎన్నెన్ని విన్యాసాలు, రుతువులకు ప్రతిరూపాలుగా సాగే నారుపోత... తీత, నాట్లు, కలుపులు, పొట్టపోసుకోవడం, కంకి పాలుపోసుకోవడం, కోతలు, నూర్పిళ్లు, మాసూళ్ల... జీవన చక్రంలో పుట్టుక, చదువు, పెళ్లి, చావు, సుఖదు:ఖాలు, వెలుగు నీడలు... ప్రకృతి యవనికపై ప్రతిఫలించే మంచుపోత,వడగళ్ళు వాన కుండపోత, తుపాన్లు, సునామీలు, చంద్రనిప్పుల మండుటెండలు, ప్రభంజనం, అతివృష్టి, అనావృష్టి... ఇవన్నీ పొద్దుతిరుగుడే. వీటన్నింటితోపాటు పరిభ్రమించే మానవజీవితాలు, కాలం తెచ్చిపెట్టే మార్పులు ప్రకృతిలో కనిపిస్తాయి.

కాలచక్రభ్రమణంతోపాటు మనుష్యుల జీవితాల్లోనూ మార్పులు, పసివాడి బోసినవ్వులు నుంచి పండు ముదుసలి బోసినోరు వరకు... చిగురించుకాలం, ఆకురాల్చుకాలం !జీవిత గమనం పొద్దుతోపాటేనన్నమాట. అయితే అందరూ ప్రయాణికులే! కష్టం, నష్టం, సుఖం, సౌఖ్యం ఎవరెవరికి...ఏ మేరకు అన్నదే జీవనసారం. ఈ జీవనగమనంలో మనిషి నడతే నడక. చిట్టచివరి గమ్యం వదిలేస్తే... జీవన గమ్యాలు ఒక్కొక్కరికి ఒక్కొక్కటిగా ఉంటాయి. అంతా పొద్దుతిరుగుడే !

జీవితం ఎలా ఉండాలి... జీవన గమనం ఎలా సాగించాలి? లక్ష నిర్వచనాలు... సవాలక్ష మార్గనిర్దేశాలు. అయినా సరే ఎవరో ముందుగానే చెప్పేసినట్లుగా జీవితాలు సాగిపోతుంటాయి. అది ప్రకృతి ధర్మమని కొందరు... విధి రాత అని మరికొందరు అంటుంటారు. జీవితాన్ని మనకు మనమే తీర్చిదిద్దుకోవచ్చని గుర్తించాలి. మనిషిగా పుట్టడమంటేనే మనకో జీవితం ఉన్నట్లు... దాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత, కర్తవ్యం మనమీదే ఉన్నట్లు. మనం జీవించడమే కాదు, ఎదుటి వారు జీవించే అవకాశం ఇద్దాం. ఎదుటి మనిషే కాదు, ప్రకృతిలో తోటి జీవులన్నింటికీ మనతోపాటే జీవించే హక్కు ఉందన్న ఎరుకతో జీవిద్దాం. పొద్దుతోపాటే తిరుగుదాం. వదలిన ప్రతిసారీ కొత్త పొద్దుకోసమే ఆరాటపడదాం. జీవలక్షణాన్ని, జీవించే సత్తువను కాలం నుంచే గ్రహిద్దాం. పాఠాలు... పాఠాలుగా నేర్చుకుందాం.

ఇప్పుడు అంతా కొత్త సంవత్సరపు పొద్దుపొడుపే. కొత్త కోర్కెలకు, ఆశలు... ఆశయాలకేసి వెలుగుచూపే, కాలాన్ని కనిపెట్టి నడుద్దాం. వాలుగా... ఏటవాలుగా... కొండొకచో ఎదురీదుతూ జీవితాన్ని జయిద్దాం. మరో సంవత్సరానికేసి కాలం పరుగెడుతున్నన వేళ ఇది. ఎన్నెన్నో కొత్త మార్పులకు శ్రీకారం చుట్టింది. సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఎవెరిథింగ్ ఈజ్ ఫ్లో అన్నట్లు ఈ కాలం ఓ నిరంతర ప్రవాహం. దీనిలోనే ఎన్నెన్నో సుడులు, మలుపులు ఉంటాయి. కొత్తనీరు కలుస్తుంటుంది. ఒక చోట సెలయేరులా పరుగులిడిత... మరోచోట పిల్లకాలువలా సాగుతుంటుంది. మరోచోట తన విశ్వరూపం చూపుతుంటుంది. ప్రతి మార్పును మనిషి అర్థం చేసుకుంటూ... అవగాహన చేసుకుంటూ... అధ్యయనం చేసుకుంటూ దానితో పాటు సాగితేనే జీవన ప్రస్థానం సాఫీగా సాగుతుంది. విజయం చేతికి అందివస్తుంది.

నిన్నలా నేడు ఉండదు. నేటిలా రేపు ఉండబోదు. ప్రతిదీ నిత్యనూతనంగానే సాగుతుంది. కొన్నింటిని త్యజిస్తుంది. కొన్నింటిని భరిస్తుంది. కొన్నింటికి పీఠం వేస్తుంది. ఇదంతా మార్పులో భాగమే. సామాజికంగా ఎన్నో మార్పులు.. చేర్పులు.. కూర్పులు చోటుచేసుకున్నాయి. సంఘర్షణ నుంచి సామరస్యతకు మారినట్లు కనిపించేంతలోనే మళ్లీ సంక్షోభం పుట్టుకొస్తుంది. ఇది ప్రకృతి ధర్మం.

– శ్రీకాంత్ కోడూర్, సహాయసంపాదకులు




నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు ప్రజాదరి చేరేందుకు 'జనచైతన్యయాత్ర'లో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ...

తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు క్రిస్మస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు..

**లక్కినేని హరినాథ నాయుడు**

(నారాలోకేష్ అభిమాని)

మల్లెల్లోపల్లి, నల్లగుట్లపల్లి గ్రామం, వెంకటాపురం పంచాయితి, ఓ.డి.చెరువు మం॥.





నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు ప్రజాదరి చేరేందుకు 'జనచైతన్యయాత్ర'లో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ...

తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు క్రిస్మస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు..

**చెరువు రవీంద్రారెడ్డి**

మండల టిడిపి సీనియర్ నాయకులు

యం.బి. క్రాస్, సున్నంపల్లి గ్రామ పంచాయితి, ఓ.డి.చెరువు మండలం.



క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు...
మరియు 39వ అయ్యప్ప స్వామి
మండల పూజోత్సవానికి విచ్చేయు భక్తాదులకు
స్వాగతం... సుస్వాగతం...







హిందూపూర్‌రోడ్,
కదిరి - 515 591
అనంతపురం జిల్లా.



## జన్మదిన శుభాకాంక్షలు...



కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు
శ్రీ కందికుంట వెంకటప్రసాద్‌గారికి జన్మదిన శుభాకాంక్షలు...
కదిరి పట్టణ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు మరియు మా కస్టమర్లకు
క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...

**శ్రీ విజయలక్ష్మి జ్యువెలర్స్ & గోల్డ్‌వర్క్స్**
**5/42, చౌక్ కార్నర్, తేరు బజార్, కదిరి.**



ప్రొ॥ యం. క్రిష్ణమూర్తి,
సెల్: 9573583055, 9440243457





## క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు...



**శ్రీ చిన్నసాని లక్ష్మీరెడ్డి**
స్పెషల్ ఆఫీసర్
శ్రీ బాలాజీ విద్యా సంస్థలు, కదిరి.



**శ్రీ టి. భాస్కర్‌రెడ్డి**
ప్రిన్సిపల్
శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్, కదిరి.



**శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి**
సూపరింటెండెంట్
శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్, కదిరి.

**వివేకానంద డిగ్రీ కాలేజ్**
**మరియు**
**బసిరెడ్డి జూనియర్ కాలేజ్,**

అయ్యప్పస్వామి దేవాలయం రోడ్డు,
గాయత్రి నగర్, కదిరి.



## స్వాగతం... సుస్వాగతం...



శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి 39వ మండల పూజోత్సవానికి విచ్చేయు అయ్యప్పస్వామి భక్తాదులకు స్వాగతం... సుస్వాగతం...
శబరిమల శ్రీమణికంఠ అయ్యప్పస్వామి దర్శనార్థం మాలధారులకు, భక్తులకు అయ్యప్పస్వామి
కృపాకటాక్షములు కలగాలని ప్రార్థిస్తూ... స్వామియే శరణం అయ్యప్ప

జనరల్ ఏజెన్సీ ఐఓసి పెట్రోల్‌బంక్,
గజ్జలరెడ్డిపల్లి, మదనపల్లిరోడ్, కదిరి.
సెల్: 9440781766



బండ్రేవు రఘునాథరెడ్డి



## స్వాగతం... సుస్వాగతం...







**బి.యస్. నాగరాజు** (తులసి)
గురుస్వామి, /పూజారి,
శ్రీఅయ్యప్పస్వామి సన్నిదానం, కదిరి.
సెల్: 8985957583



ఖాద్రీపురంలో అతిభారీ విగ్రహ సుందర రూపుడు
శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించండి

డిసెంబర్ 12, 13 తేదీల్లో 39వ మండల పూజోత్సవం, కన్నెస్వామి,
గురుస్వాముల పూజోత్సవాలకు విచ్చేసే అయ్యప్పస్వామి భక్తాదులకు
స్వాగతం... సుస్వాగతం...
శబరిమల శ్రీమణికంఠ అయ్యప్పస్వామి దర్శనార్థం వనయాత్ర వెళ్లే
అయ్యప్ప మాలధారులకు, భక్తులకు అయ్యప్పస్వామి కృపాకటాక్షములు
కలగాలని ప్రార్థిస్తూ... ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప



**యన్.వి. ప్రసాద్,**
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర పూల మండి, వేమారెడ్డి సర్కిల్, కదిరి.
కదిరి పట్టణ బలిజ సంఘం కార్యవర్గ సభ్యులు
శ్రీ అయ్యప్పస్వామి సన్నిధానం కమిటి కార్యవర్గసభ్యులు, కదిరి



Editor, Printed & Owned by : Pacharla Anjaneyulu Naidu, Harithasri Jayamanikanta Printers, D.No.1-54 Thummalakuntlapalli (Vi.&Po), O.D.Cheruvu Mandal, Anantapuramu Dist. A.P., Anantapur Dist. - 515 561, A.P., Editor : Pacharla Anjaneyulu Naidu , Cell: 9908342433, 9885578756
email: sreemanikanta.haritha@gmail.com

# శాంతిశీల సమర యోధుడు!

ఇరవయ్యవ శతాబ్దపు భారతదేశాన్ని రాజకీయంగా, సామాజికంగా ప్రభావితం చేసిన అత్యంత శక్తిమంతుడైన స్వాతంత్ర్యోద్యమ నాయకుడు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. 'జాతిపిత'గా ఆయనను భావించినప్పుడు ఒక్క భారత్‌కే ఆయన పరిమితమైన వ్యక్తిగా అనిపించినప్పటికీ, 'మహాత్మ'గా ఆయనను అవతరింపజేసిన సిద్ధాంతాలు.. అహింస, సత్యాగ్రహం, విశ్వవ్యాప్తంగా మన్ననలు పొందినవి! ఈ రెడు సిద్ధాంతాలకు ఆయుధాలుగా చేసుకుని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన భారత జాతీయోద్యమాన్ని ఇంచుమించుగా ఒక్కతాటిపై నడిపించారు.

మిగతా 2వ పేజీలో…

ప్రాథమికంగా హైందవ మత విలువలను అనుసరించిన గాంధీజీ క్రమేణా జైన, క్రైస్తవ మతబోదనలకూ, టాల్‌స్టాయ్, థోరో రచనలకూ ప్రభావితులై అంత్యసారంగా 'సత్యాగ్రహ' సిద్ధాంతాన్ని పైకి తేల్చారు. సత్యాగ్రహం అంటే... దౌర్జన్యాలపై హింసకు తావులేని ఒక బలమైన నిరసన విధానం.

1920 నాటికి గాంధీజీ భారత రాజకీయాలలో ముఖ్య నాయకుడయ్యారు. ఆయన నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేపట్టింది. శాంతియుతమైన సహాయ నిరాకరణకు గాంధీజీ ఇచ్చిన పిలుపును అందుకుని బ్రిటీష్ వస్తువులను, సంస్థలను బహిష్కరించిన వేలాదిమంది భారతీయులు అరెస్టయ్యారు. 1922లో గాంధీజీ కూడా అరెస్టయ్యారు. ఆయనకు ఆరేళ్ళ కారాగార శిక్ష పడింది. అయితే రెండేళ్లకే విడుదలయ్యారు. అనంతరం రాజకీయాల నుంచి వైదొలగి, అప్పటికే క్షీణించి ఉన్న హిందూ–ముస్లిం సంబంధాల పునరుద్ధరణకు అంకితమయ్యారు. 1930లో శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించారు. ఉప్పుపై బ్రిటిష్ ప్రభుత్వం పన్ను విధించినందుకు నిరసనగా దండి ప్రాంతంలో సముద్రపు ఒడ్డుకు యాత్ర జరిపి, తమ ఉప్పును తామే తయారుచేసుకుంటామన్న సంకేతాన్ని బ్రిటీష్ వారికి పంపారు గాంధీజీ. తరువాత 1934లో పార్టీకి రాజీనామా చేశారు. తన అహింసా సిద్ధాంతాన్ని పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నందుకు ఆవేదన చెంది ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో 1945 నాటికి బ్రిటిష్ ప్రభుత్వానికీ, భారత జాతీయ కాంగ్రెస్‌కుఉ మధ్య చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. 'మౌంట్‌బాటన్ ప్లాన్' తయారైంది. ఆ ప్రకారం 1947లో బ్రిటీష్ ఇండియా విభజన జరిగి ఇండియా, పాకిస్తాన్ అనే రెండు స్వతంత్ర రాజ్యాలు మత ప్రాతిపదికన ఏర్పాటయ్యాయి. గాంధీజీ ఈ విభజనను వ్యతిరేకించారు. విభజన కల్లోలాన్ని చల్లబరిచేందుకు ఆయన కలకత్తా, ఢిల్లీలలో నిరాహారదీక్షలు చేపట్టారు కూడా. అటు, ఇటు ప్రజలు, ప్రభుత్వాలు సద్దుమణిగే సమయంలో 1948 జనవరి 30న ఒక హిందూ అతివాది పేల్చిన బుల్లెట్‌లకు గాంధీజీ నేలకొరిగారు. ఆయన మరణం జాతిని దిగ్భ్రాంతికి గురిచేసింది. అయితే మహాత్ముడికి మరణం అనేది ఉంటుందా ? మనిషి గాంధీమార్గంలో నడుస్తున్నంత కాలం ఏ తరంలోనైనా మహాత్ముడు జీవించి ఉన్నట్లే.

# శ్రీ సత్యనారాయణవ్రత వైశిష్ట్యము

ఒకానొకప్పుడు నైమిశారణ్య మందున్న శౌనకాది ఋషీశ్వరులందరూ సమావేశమై ఏ వ్రతము చేగతాని తపస్సు చేతగాని మనుజుల వాంఛితఫలములు నెరవేరునని సమస్త పురాణములు తెల్పినవాడు మహానుభావుడు అగుసూత మహామునిని అడుగగా, పూర్వకాలమున ఈ విషయముననే నారదమహాముని శ్రీమహావిష్ణువునని అడిగినాడు. ఆ ఉపదేశము మీకునూ వివరిస్తాను.

ఒకసారి నారద మహాముని లోకాను గ్రహాకాంక్షచేత సర్వలోకములు తిరుగుచూ భూలోకానికి వచ్చి భూలోకంలో ప్రజలు పడుచున్న కష్టనష్టములును, అనేక యోనులందు పుట్టుచు అనేక జన్మలను ఎత్తుచు దు:ఖముతో కూడినవారు చేయుపాపకార్య ములను చూచి ఈ ప్రజలందరూ ఏవిధంగా తరించెదరని నారదుడు వైకుంఠమునకు వెళ్లి శ్రీమహావిష్ణువును అడుగగా దానికి మహావిష్ణువు మంచి ప్రశ్నవేసినావు అని సంతోషించి మహాపుణ్యప్రదము స్వర్గమర్త్యలోకములలో దుర్లభము అయిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతమొకటి కలదు. దానాని నీయందున్న వాత్సల్యముతో చెబుతాను. ఈ వ్రతమును చేసిన భక్తజనులు ఈ లోకంలో సద్యకాలమందే సమస్త సుఖములు అనుభవించి ముక్తినొందగలరు. ఈ వ్రతమును ఆచరించుట చేత దు:ఖశోకములు నశించును. ధనధాన్య సంపత్తులును కల్గును. స్త్రీలకు సౌభాగ్యము నిచ్చును. సంతానకరమగును. అన్ని విధములా విజయములను ప్రసాదించును. దారిద్ర్యముతో బాధపడుచున్నప్పుడు, ఆపదలు సంభవించినప్పుడు తన్నివారణార్థం ఈ వ్రతం చేయవలెను. మాఘమాసము నందుగాని వైశాఖ మాసమునందు గాని, కార్తీకమాసమునందు గాని ఈ వ్రతమును చేయవచ్చును. ప్రతీ మాసమందుగాని, ప్రతీ సంవత్సరమునకు నొకసారిగాని చేయవలయును. ఏకాదశి, పూర్ణిమ సంక్రమణ దినములు శ్రేష్టములు.

'మస్మిన్నస్మిన్దినే మర్త్యాభక్తి శ్రద్ధాసమన్విత:" అని అన్నందున ఏదో రోజైనను భక్తిశ్రద్ధలతో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతము ఆచరించవలెనని శ్రీమహావిష్ణువే స్వయముగా చెప్పెను. ఈ వ్రతమును కల్పము నందు చెప్పబడినట్లుగా పౌరాణిక, వైదిక మంత్రములతో సమస్త వర్ణములవారు చేయవచ్చును. ముందుగా విఘ్నముల కధిపతియైన విఘ్నేశ్వరున్ని పూజించి కలశము నందు వరుణ దేవుని ఆహ్వానించి లోకపాలకులైన గణపతిని, బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, గౌరీ మున్నగు పంచలోకపాలకులను పూజించి మంటపము నందు అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత ఆదిత్యాది నవగ్రహములను ఇంద్రాది అష్టదిక్పాలకులను ఆవాహనచేసి అర్చించవలెను. మహాలక్ష్మీసమేత శ్రీసత్యనారాయణస్వామి వారిని సహస్ర నామములతో పూజించి అధ్యాయపంచకమైన కథను చదివి' రంభాఫలంఘృతం క్షీరం గోధుమస్యచ చూర్ణికం' అరటి పళ్ళు, గోధుమనూక, పాలు, పంచదార, ఆవునెయ్యి, మొదలగు సుగంధ ద్రవ్యములతో కూడినదియు సత్యదేవునకు అత్యంత ప్రీతిపాత్రమైనదియు అగు 'సపాద' ప్రసాదమును ఆరగింపుచేసి వ్రతమును సంపూర్ణము చేసుకొనవలెను. భక్తిశ్రద్ధలతో వ్రతమాచరించడం ఎంత ప్రధానమో, ప్రసాద భక్షణము కూడా అంతయే ప్రధానము. మహారాజు గోపాలకు విచ్చిన ప్రసాదమును తినడం మానేసి విడిచిపెట్టినందున చాలా దు:ఖమును పొంది తన అపరాధమును తెలుసుకొని యధావిధిగా వ్రతప్రసాదములు స్వీకరించడం వల్ల దు:ఖమంతా పోయి సౌఖ్యములు కలిగినవని మనకు తెలియుచున్నది.

నారదా ఈ వ్రతమును ఎవరైతే భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారో అట్టివారందరూ కోరిన సమస్త కోరికలను పొంది సమస్త సుఖములను అనుభవిస్తారని నారదునకు శ్రీమహావిష్ణువు తెలుపగా నారదుని నుండి నేను తెలుసుకొని మీరందరికి చెప్పి మా ద్వారా సమస్త జనులకు వివరించిన వాడినైతిని అని సూతమహాముని పలికెను. స్వామివారి వ్రతమును ఆచరించినచో స్వామి వారి అనుగ్రహమేకాక వ్రతములో ఆవాహన చేసిన అంగదేవతలైన లోకపాలకులు, ఇంద్రాది అష్టదిగేశ్వరులు, ఆదిత్యాది నవగ్రహముల యొక్క అనుగ్రహము సర్వులకు కలుగును. ఇంతటి మహత్తరమైన వ్రతము అనునిత్యము అన్నవరం శ్రీసత్యనారాయణస్వామి వారి సన్నిధిలో భక్తకోటి ఆనందోత్సాహములతో జరుపుకొనుచున్నారు. మన ఇంట ఏ శుభకార్యము జరిగిననూ తదనంతరము సత్యనారాయణస్వామి వారి వ్రతమును చేయడం అలవాటుగా ప్రాచీనముగా యున్నది. దేవాలయము నందుగాని నదీతీరమునందుగాని గోసమూహము నందు గాని బృందావనమందుగాని ఎటువంటి వ్రతపూజాదులు గావించిననూ అవి అన్నియూ అనంత ఫలప్రదమగును. అందువల్ల అన్నవరంలో వ్రతం చేసుకున్నచో అది సుప్రసిద్ధ దేవాలయము కావున వైకుంఠములో శ్రీమహావిష్ణువు వచ్చును. పంపానదీ తీరములో శ్రీస్వామివారు వేంచేసి యున్నందున నదీతీరములో చేసుకున్న ఫలముదక్కును. దేవస్థానము వారు గోపోషణ చేయుచున్నారు.

# రథసప్తమి

సౌరమానం ప్రకారం వచ్చే పండుగల్లో 'రథసప్తమి' ఎంతో ప్రముఖమైంది. మాఘ శుద్ధ సప్తమి, విశాఖ నక్షత్రంలో అదితి కశ్యపులకు జన్మించిన సూర్యభగవానుడి జయంతి రోజు. సప్తాశ్వ రథారూఢుడై మొట్టమొదటిసారిగా ఈ పర్వదినాన భూమికి దర్శనమిచ్చాడు ఆదిత్యుడు. అందుకే దీన్ని 'రథసప్తమి' అంటున్నారు. సూర్యరథంలోని భాగాలు సంవత్సరంలోని కాలాంశాలు. రథచక్రంలో మధ్యగల నాభి పగలు, ప్రాత:కాలం సంగమ కాలం. మధ్యాహ్న– సాయంకాలాలు పంచాయుధాలు. ఆరు రుతువులు చక్రంలోని ఆకులు. అర్ధ కామాలు రెండు ఇరు సులు. ధర్మ మే ధ్వజం. గాయత్రి, విష్ణువు, అనుష్టుప్పు, జగతి, పంక్తి, బృహత్తి, ఉష్ణిక్కు అనే ఛందస్సులు ఏడు గుర్రాలు. రథ సారథి అనూరుడు. ఆదిత్యుడికి అమరకోశంలో యాభై రెండు పేర్లున్నాయి. ఉత్తరదిశ వైపు సూర్యుడి ప్రయాణం రథసప్తమి నుంచే ప్రారంభమైందని, ప్రత్యక్ష కర్మసాక్షి ప్రభా కరుడి ఆరాధన వేదకాలంలోనే మొదలైందని చెబుతారు. సూర్యారాధనవల్ల జ్ఞానం, సద్గుణం, వర్చస్సు, బలం, ధనం, సంతానం, పాపనాశనం, ఆయుర్వృద్ధి, సకల రోగనివారణ, సర్వ బాధావిముక్తి పొందవ చ్చునని వేదాల్లో అభివ్యక్తమైంది. చరాచర జీవులన్నింటికీ మూలం సూర్య కిరణజాలమేనని ఆధునిక విజ్ఞానశాస్త్రం సైతం అంగీకరిస్తోంది. సూర్య నమస్కారాలు మానవాళి శ్రేయం కోసం నిర్దేశితమైనవి. బాను డు మేరు పర్వతం మీద నుంచి ప్రాక్ పశ్చిమాలకు ప్రయా ణిస్తూనే యాజ్ఞవల్కుడికి, హనుమంతుడికి వేద, శాస్త్ర వ్యాకర ణాదులు నేర్పాడని, వనవాసంలో ఉన్న ధర్మరాజుకు అక్షయ పాత్ర ఇచ్చి ఆదుకున్నాడని అంటారు. రథం 'చిత్ర రథం' కనుక రవి చిత్రరథుడయ్యాడు. ఆయన బ్రహ్మ,విష్ణు, శివాత్మ కుడూ అయిన సవితృ స్వామి. ఆదివారం, సప్తమి తిథి సూర్యారాధనకు ప్రశస్తమైనవి.

సూర్యుడు పన్నెండు మాసాల్లోను, ధాత, ఆర్యమా, మిత్ర, వరుణ, ఇంద్ర, వివస్వాన, పుషా, పర్జన్యుడు, అంశ మాన్, భగ, తృష్టా, విష్ణు అనే పేర్లతో ఆయా రుతువులను అనుసరించి లోకానికి తగిన విధంగా ఉష్ణోగ్రతలు అందిస్తు న్నాడు. అఖిల సృష్టినే పోషిస్తున్నాడు.

రామాయణ కాలంలో శ్రీరాముడు 'ఆదిత్య హృద య' స్తోత్ర ఉపదేశం అగస్త్య మహర్షి నుంచి పొంది, సూర్యుణ్ని ఆరాధించి, రావణసంహారం చేశాడంటారు. కుంతీదేవి సూర్య మంత్ర ప్రభావం వల్లనే కర్ణున్ని పుత్రుడిగా పొందిందని, సత్రా జిత్తు సూర్యారాధన చేసి 'శమంతకమణి'ని పొందగలి గాడని చెబుతారు. ప్రస్కణ్వ మహర్షి సూర్యజపం చేసి చర్మరోగం నుంచి విముక్తుడైనాడని, భద్రేశ్వరుడనే రాజు సూర్యుణ్ని అర్చించి శ్వేతకుష్టు వ్యాధి నుంచి నివృత్తుడైనట్లు పురాణక థనం. మయూరుడనే కవి సూర్య శతకం రాసి చర్మవ్యాధి పోగొట్టుకున్నాడంటారు. కాంభోజ దేశాధిపతి యశోధర్ముడు వ్యాధిగ్రస్తుడైన తన పుత్రుడి చేత రథసప్తమి వ్రతం చేయించి, పట్టాభిషిక్తుడ్ని చేసినట్లు భవిష్య పురాణం చెబుతోంది. బ్రహ్మర్షి విశ్వామిత్ర ఆవిష్కరించిన సూర్య సంబంధిత గాయత్రీ మంత్రం–మానవ జాతికి మహిమాన్విత మోక్షమార్గం సూత్రం. వేదాలు, ఉపనిషత్తులు, పురాణేతిహాసాలు, ధర్మశా స్త్రాలు సూర్యశక్తిని బహువిధాలుగా వ్యాఖ్యానించాయి. సూర్యు డి కృప కోసం 'అరుణ పారాయణం ' చేసే సంప్రదాయం కూడా ఉంది. శ్రీకృష్ణుడి పుత్రుడు సాంబుడి సూర్యోపాసన అనన్య సామాన్యమంది.

సహస్ర కిరణుడైన సూర్యభగవానుడి ప్రధానసప్త కిరణాలు–'సుషుమ్నం, హరికేశం, విశ్వకర్మ, విశ్వవ్యచ, సంప ద్వసు, అర్వాగ్వసు, స్వరాడ్వసు' లను రోజూ స్మరిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని రుగ్వేదం చెబుతోంది. సూర్య వర్ణన శిల్ప శాస్త్రంలోనూ ఉంది. సమస్త ప్రాణికోటిలో అంత ర్యామియై ఉన్న విశ్వసాక్షి, మనం చేస్తున్న పాపపుణ్యాలకు ప్రత్యక్ష సాక్షి. పాపభీతి, పుణ్యప్రీతి ఆ స్వామి వల్లే మానవ జాతిలో పరిఢవిల్లగలవు. వైవస్వత మన్వంతరానికి మొదటి తిథి రథసప్తమే. సూర్యుడికిచ్చే అర్ఘ్యం పుణ్యప్రదమైంది.

రథసప్తమి నాడు బ్రాహ్మీముహూర్తంలో గ్రహనక్షత్రాల సన్నివేశం సూర్య రథాకారంలో గోచరిస్తుంది.ఆ సమయాన జిల్లేడు, రేగు, చిక్కుడు ఆకులు తలపై ఉంచిఅభ్యంగన స్నానం చేస్తారు. ప్రమిదల్లో దీపాలు వెలిగించి నదిలో వదిలి మళ్లీ స్నానం చేస్తారు. తులసి కోట ముందు ముగ్గులతో అలంకరించి, పిడకల మంటపైన ఆవుపాలు పోసిన కొత్త పంట బియ్యంతో పొంగలి చేసి అగ్నిహోత్రుడికి, తులసి మాతకు, సూర్యదేవుడికి నివేదన చేస్తారు. షోడశోపచారాలతో, అష్టోత్తరాలతో భాస్కరుని అర్చించిన అనంతరం ప్రదక్షిణ చేసి, దాన దక్షిణ తాంబూలాదులతో వేదపండితులను సంతృప్తిపరుస్తారు. కొందరు రథసప్తమి వ్రతమాచరిస్తారు. సప్తవర్ణాలకు ప్రతీకగా ప్రకాశించే ప్రభాకరుడు, సప్తలోకప్రదీనుడు, జీవకోటి చర్మచక్షువుల ముందు నడయాడే దివాకరుడికి సంజ్ఞ, ఛాయ, పద్మిని, ఉష అని నలుగురు భార్యలు. యముడు, వైవస్వతుడు, శని, అశ్వనులు పుత్రులు. యమున పుత్రిక. ఈ పర్వదినాన మహా సౌర మంత్రహోమం చేసి ఎన్నో సత్ఫలితాలు పొందవచ్చునంటారు. షష్ఠితో కలిపిన రథసప్తమి మరీ ఫలప్రదమని విజ్ఞులు చెబుతారు. వ్రత చూడామణి, ధర్మసింధువు, నిర్ణయామృతము, మదన రత్నము వంటి ఉద్గ్రంథాల్లో ఈ పండుగ గురించిన విశేషాలెన్నో ఉన్నాయి. ఆపదల్లో, పాపాల్లో కూరుకుపోయినా, అడవి మధ్య దిక్కు తోచకున్నా, అనారోగ్యంతో వ్యధ చెందుతున్నా ఆదిత్యుడి ఆరాధన ఎంతో మంచిదంటారు.

# మోక్షప్రాప్తికి సాధనం... భగవద్గీత

మార్గశిర శుక్లపక్ష ఏకాదశి గీతాజయంతిగా చెప్పబడుతోంది. కురుక్షేత్ర యుద్ధం సందర్భంగా అర్జునుడికి కృష్ణుడు గీతోపదేశం చేసిన రోజది. ఈ భగవద్గీత మోక్షప్రాప్తికి సాధనం గనుకే గీజయంతికి ఎంతో పవిత్రత లభించింది.

భక్తి జ్ఞానవైరాగ్యాలను అలవరచుకోవడానికి ఎంతో గొప్పగా సహాయపడే గుణత్రయాన్ని వివరించే గ్రంథం భగవద్గీత. మనలోని అజ్ఞానానికి ప్రతీకగా అర్జునుడిని పోలుస్తూ అతనిలోని బంధుప్రేమ, గురుప్రీతివంటి లక్షణాల్ని తొలగించి సరైన జ్ఞానాన్ని కలిగించి కార్యోన్ముఖులను చేసేది, సకల దర్శనాలకు దర్శనం అనదగినది గీతాశాస్త్రం. ఈ ప్రపంచంలో మన ధర్మాన్ని మనం నిర్వర్తించక తప్పదు. మంచిదో, చెడ్డదో, మన చర్యకు ప్రతిఫలాన్ని అనుభవించక తీరదు. ఏమైనా విధికి ఈ మంచిచెడ్డలు రెండూ బానిసలే. అందువల్ల సుఖమైనా, దు:ఖమైనా అనుభవించి తీరాలి.

**"సహజం కర్మ కౌంతేయ సదోష మపి న త్యజేత్**
**సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్ని రివావృతా" –**
**(గీత అ. 18, శ్లో 48)**

ఓ అర్జునా ! స్వభాషసిద్ధమైన, కర్మ దోషయుక్తమైన, త్రిగుణాత్మకమైనదాన్ని వదలరాదు. పొగచేత అగ్ని కప్పబడ్డట్లు సమస్త కర్మలు త్రిగుణ దోషాలచేత కప్పబడి ఉన్నాయి. భవబంధాల నుండి తప్పించుకోవాలనుకుంటే, మన బాధ్యతలన్నీ భక్తితో భగవంతుని పాదాలకే అర్పించాలి.

మన యోగక్షేమాల్ని చూసే బాధ్యత ఆయనదే. బాధ్యతల్ని అప్పగిస్తే మోసేవాడు ఆయనే. మంచి చెడ్డల నుండి మనలను కాపాడేవాడు తానే అంటాడు శ్రీకృష్ణ భగవానుడు. ఎవరైతే అన్య చింతనలు మానుకుని నన్నే చింతిస్తూ నిరంతరం ధ్యానిస్తుంటారో, ఎల్లప్పుడూ నాయందే నిష్టకలిగిన ఆ భక్తుల యోగక్షేమాల్ని నేను వహిస్తానని చెబుతాడు.

కృష్ణభగవానుడు కురుక్షేత్రంలో చర్నాకోలు చేత బట్టింది రథం నడపడం కోసం కాదు. తనని ఆశ్రయించడానికి వచ్చిన వారి కామ, క్రోధ, మోమ, లోభ, మద, మాత్సర్యాలను తొలగించడానికి, జ్ఞానముద్ర కలిగి ఉన్నది గీతామృతాన్ని పితికి, అందరికీ పంచడానికి.

విదురుడు అరటిపండు నివ్వబోయి పండు పక్కనపడేసి తొక్కనిస్తే ఆ తొక్కనే భుజిస్తాడు భగవానుడు. కృష్ణమూర్తి మోహన రూపం విదురునికి ఎంతగా మైమరిపించిందో చూశారా మరి!

రాజసూయయాగంలో అందరూ తిని పారేసిన విస్తరాకులను తానే తీసేశాడు కృష్ణుడు. శబరి ఎంగిలి ఫలాలను రామావతారమెత్తినప్పుడు భుజించాడు. వేంకటేశ్వరునిగా అన్నమయ్య పల్లకిని మోశాడు. అదీ భగవంతుని లక్షణం. భక్తులంటే భగవంతునికి అంత ఇష్టమన్నమాట.

కోరికలు లేనివాడు. బాహ్యాభ్యంతర శుద్ధికలవాడు. కార్యదక్షుడు, తటస్థుడు, దిగుల్లేనివాడు, సమస్తకార్యాల్లో కర్తృత్వం వదిలినవాడు నాకు అత్యంత ప్రీతిపాత్రుడైన భక్తుడు సుమా అంటాడు కృష్ణుడు.

**యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతేర్జున**
**కర్మేంద్రియై: కర్మయోగ మసక్తస్స విశిష్యతే ॥**

ఓ అర్జునా ! ఎవరైతే ఇంద్రియాలను నియంత్రించి కర్మేంద్రియాల ద్వారా నిష్కాములై కర్మాచరణను చేస్తున్నారో అలాంటివారే శ్రేష్టులు. భగవద్గీత ప్రాముఖ్యత వివరిస్తూ మహాత్మాగాంధి ఓసారిలా అన్నారు. 'నా ఆలోచన ద్వారా నేను ఏదయినా సమస్యను పరిష్కరించలేకపోతే, స్ఫూర్తికోసం గీతను ఆశ్రయిస్తాను'.

**'కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కథాచన'**
**కర్మ ఆచరించదు. కాని దాని ఫలం గురించి ఆశించకు**

**పరిపూర్ణత్వమంటే:**

పరిపూర్ణతకు చేరటమంటే తనను తాను స్వచ్ఛమయిన మనసుతో మరచి చూసుకుని, తాను ఉన్న స్థితి ఎటువంటి దైనా దానిని ఆనందంగా అంగీకరించటం. సాధారణ స్వర్మాంగాలకు అందని ఆ అనుభవం అందుకోవాలంటే ఆధ్యాత్మిక ఆనందస్థితికి చేరాలి.

సత్యమార్గం తప్పక పయనించేవారికి తాము కొత్తగా అందుకోవలసినదేదీ లేదని, ఆత్మానందాన్ని మించినది దొరకదని అర్థమవుతుంది.

ఆ స్థిరత్వం వచ్చినవారు ఎటువంటి కష్టాలు ఎదురయినా చలించరు. భౌతిక సుఖాలను అంటిపెట్టుకుని ఉండేవారికి పలురకాల కష్టాలు కలుగుతుంటాయి. అటువంటి కష్టాల నుండి విముక్తి పొంది అద్భుతమైన ఆనంద స్థితికి చేరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

# మాతాపితరుల సేవే గొప్పదన్న పండరీకుడు

జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించకుండా వారు దేహం చాలించిన తరువాత ఉత్తరకర్మల పేరిట హడా వుడి చేసేవారు మన సమాజంలో ఎంతో మంది ఉన్నారు. సంఘంలో బంధువర్గంలో పేరు ప్రతిష్టల కోసం పాకులాడే క్రమంలో వారు పిత్రుకార్యాలను ఘనంగా నిర్వహిస్తారు. అయితే, అది కూడా ఒక విధంగా మంచి ఒరవడే అని సరిపెట్టుకోవచ్చు. కానీ, అదే తల్లిదండ్రులు వృద్ధులైన తరువాత వారిని తమ వద్ద ఉంచుకుని, వారి సంరక్షణ బాధ్యత స్వీకరించేందుకు ఆధునిక కాలంలో చాలా మందికి తీరిక ఉండదు. అది కూడా కొట్టిపారేయలేనిదే.

ఆధునిక సమాజంలో వేగం పెరగడం వల్ల ప్రతిమనిషి కాలంతో పోటీపడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రుల గురించే కాదు. కన్నబిడ్డల గురించి పట్టించుకోలేని స్థితిలో సగటు మనిషి ఉన్నాడు. ఇందుకోసం ఆయాలనూ, సేవకు లనూ వినియోగించుకుంటున్నాడు. ఇది తప్పులేదు. ఈ సేవల్లో ఆత్మీయ స్పర్శ కొరవడుతోంది. భక్తి, గౌరవాలు కొరవడుతున్నాయి. తల్లిదండ్రులకు సేవ ఎంత గొప్పదో వివరించేందుకు మన పురాణాల్లో ఎన్నో గాధలు ఉన్నాయి. చిన్నప్పుడు ధర్మవ్యాధుని కథ చదువుకున్నాం. ధర్మవ్యాధుడూ మాంసం వ్యాపారం చేసినా, తల్లిదండ్రుల సేవ కారణంగా ముక్తిని పొందాడు. అలాగే, తల్లిదండ్రుల సేవలో తరించిన వారు ఎంతో మంది గురించి మన పురాణాల్లో ప్రాచీన గ్రంథాల్లో ఉన్నాయి. వీటిలో భర్త పుండరీకుని కథ బహుళ ప్రాచుర్యాన్ని పొందింది. సంప్రదాయ కుటుంబంలో పుట్టిన పుండరీకుడు తల్లిదండ్రులనూ, కట్టుకున్న భార్యనూ విస్మరించి వెలయాలి ఇంటి చుట్టూ తిరుగు తాడు. కుటుంబ సభ్యులైవరికీ వెలయాలి ఇంటి చుట్టూ తిరుగుతాడు. కుటుంబ సభ్యులెవరికీ తెలియకుండా ఆమెకు తమ ఇంట్లో ఉన్న నగలు, నాణ్యాలు, ఇతర సంపదను దోచిపెడ తాడు. ఆమెను సరాసరి ఇంటికే తీసుకుని వచ్చి అయిన వారందరినీ ఇంట్లోంచి తరిమేస్తాడు. చివరికి అతడినే ఆమె తరిమేస్తుంది. కాళ్ళూ, కళ్ళూ పోగొట్టుకుని తల్లిదండ్రులనువెతుక్కుంటూ వెళ్తూ ఒక చోట స్పృహ తప్పిపడిపోతాడు. చివరికి కట్టుకున్న భార్య అతడిని గుర్తించి తిరిగి మనిషిని చేస్తుంది. చివరిదశలో తల్లిదండ్రుల సేవ చేసే భాగ్యం. అతడికి కలుగు తుంది. ఆ సేవలో ఉండగానే ఒకసారి సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మ వచ్చి పిలిచినా వెళ్లడు. దాంతో అతడి ఏకాగ్రతనీ, మాతాపితరుల పట్ల అతడి భక్తిని మెచ్చుకుని పాండురంగడు అతడికి ముక్తిని ప్రసాదిస్తాడు. ఈ కథ ద్వారా తెలుసుకోవల్సిన ముఖ్యమైన విషయం దైవం కన్నా, తల్లిదండ్రుల సేవ గొప్పదేనేది.

తల్లిదండ్రులను వృద్ధాప్యంలో చంటిపిల్లల్లా సంరక్షించేవారే నిజమైన పుత్రులు. పుండరీకుని గాధ ఒక ఉత్తమ భక్తి సంప్రదాయానికి దారి తీసింది. తల్లిదండ్రుల సేవ చేసుకొని వచ్చే వరకూ అక్కడే ఉండమని భగవంతునితో అనగలిగిన పుండరీకుడు ఎంతటి గొప్ప భక్తుడో ఈ కథ తెలియజేస్తోంది. తనను కొలిచేవారిని భగవంతుడు ఏ రీతిన కాపాడుతాడో కూడా ఈ కథ ద్వారా కూడా మనకు అవగతం అవుతోంది. జన్మనిచ్చిన తల్లిదండ్రులనూ విద్య నేర్పిన గురువునూ గౌరవించాలనే ఉత్కృష్టమైన సంప్రదాయాన్ని మన పెద్దలు పాటించి మనకు ప్రబోధించారు. వారి అడుగుజాడల్లో నడవడమే మన కర్తవ్యం.